R.No.M 3152. Estd. 1930
LICENCE NO. 4.

జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 40	శుక్రవారం - 4-10-46 - నెల్లూరు.	వెల 0—1—6

భారత సర్వసేనాని నేతాజీ?

నేతాజీ సుభాషచంద్రబోస్ ఇండియాలోనే వున్నాడనీ, తను భారతదేశపు తొలి సర్వసేనాని కావాలని వాంఛిస్తున్నాడని, అందుకు గాను తను ఆజాద్ హింద్ ఫౌజ్ సర్వసేనానిగావుండి అనుభవం గడించాననీ, కాంగ్రెసు అధ్యక్షపదవిపై వారికి ఇచ్ఛలేదని ఈ సంగతంతా గన కుటుంబీకులకు తెలియజేసినట్లు—జవహర్ లాల్ కుగూడ తెలిపినట్లు తెలియుచున్నది.

జమీన్దారీలకు తిలోదకాలు.

అఖిలభారత కాంగ్రెస్‌నుండి రాష్ట్రాలకు తాకీదులు.

—కోలనార్.

" మాబొర్డీజమీందార్ల పొందు,
" మాప్రాణాలపైపొంచి మానాలుహరియించె "

అని ఆంధ్ర రైతాంగం ఇరవైసంవత్సరాలుగా ఎలుగెత్తి చాటుతు చేసిన ఆందోళన యీనాడు కార్యరూపమందబోతుండటం యెంతో సంతోషదాయకం.

భారతదేశమంతటిలో ప్రప్రథమంగా, వెంకటగిరి జమీన్ రైతులు లేవదీసిన యీఆందోళనానీలం, ఆంధ్రావనియంతటా అల్లుకొని, భారతావనియంతటను యెగబ్రాకిందంటే, గర్వించని ఆంధ్ర రైతు, జమీన్ రైతు వుంటాడా!

మొన్న ఢిల్లీలోజరిగిన అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గంవారు జమీందారీ నిర్మూలనావశ్యకతను గుర్తిస్తూ, రాష్ట్రాలలోని కాంగ్రెస్ మంత్రివర్గాలకు తాకీదులు పంపింది. జమీందారీవిధాన నిర్మూలన కవలంబించు కార్యక్రమము సూచనలు (ప్రపోజల్సు) రెండునెలలలో పంపాలని ఆదేశించింది. అన్నిరాష్ట్ర కాంగ్రెస్ మంత్రివర్గాలనుండి సూచనలు అందిన మీదట, జమీందారులకు యివ్వవలసిన నష్టపరిహార ప్రశ్నవిషయమై ఒకపాలసీని నిర్ణయిస్తారు.

ఏదోవిధంగా రైతాంగానికి జమీందారీపొందు తప్పిపోయేరోజువచ్చింది. రైతులు దీన్నివిని ఆనందసాగరంలో, ఓలలాడుతుంటే, బీహార్ జమీ దార్లు 'గోల' ప్రారంభించారు. వారు " కాంగ్రెసువలుగులబడి యింతగ పెంపొందుటను యేమీమోచేశారట! వారిని కనిపెట్టాలట! " ఇదీ వారిమొర!

జమీందారులు యేమిచేసినదీ యెవరికి తెలియని విషయం, గొఱ్ఱెంపై యీతోడేలుపెత్తనం యింకా వుంచటానికి, అమ్మపుట్టిల్లునుగురించి మేనమామ దగ్గరనా పొగడటం!

జమీందారీవిధానం రద్దుకావటం తథ్యం.

ఐతే ఏ విధంగా? యిక్కడ జమీందారులు తమ ప్రాబల్యాల్ని, అర్థ అంగబలగాలను ప్రయోగించి, తమ కనుకూలంగా పరిస్థితిని మార్చుకోటానికి ప్రయత్నం చేయవచ్చు. కాబట్టి యిపుడే రైతాంగం యెంతో మెలకువతో మెలగాలి. కాంగ్రెసు మంత్రివర్గాలకు ప్రజామద్దతు విశేషముగ యిచ్చుకుంటూ తమ కనుకూలమైన విధముగ జమీందారీ విధానమును రద్దుపరపించుకోవాల.

మనరాష్ట్రానికి సంబంధించి పంతవరకు ఆలశ్యమైనా మనకాంగ్రెసు మంత్రివర్గం, అకృషిలో నేవున్నట్లు అనుకోవాలె.

మున్ముందు జమీందారులు రైతులవద్ద వసూలు చేసే శిస్తులను, 1802 నాటి చట్టబద్ధమైన ప్రతిపత్తికి దిగించబోతున్నామనీ శిస్తువసూలు హక్కును పోగొట్టుకుంటున్న (జమీందారీవిధానం నిర్మూలనం మూలంగా) జమీందారులకు, తగ్గించబడిన శిస్తులకను గుణ్యముగు నష్టపరిహారమివ్వటానికి యత్నాలు జరుగుతున్నాయని మనమంత్రివర్గం అంటున్నది.

దీనికంటె ఒకేమాటు జమీందారీపద్ధతి రద్దు చెయ్యాలె. పెద్దజమీందారులకు పరిహారమును తగ్గిస్తూ, చిల్ల జమీందారులకు పరిహారం హెచ్చించే పద్ధతి బీహార్ ప్రభుత్వం ఆలోచనలోవున్నది. అదీగాక అసలు యే జమీందారులకుగూడ ఒకటి రెండు లక్షల రూపాయిల పరిహారముకు మించరాదు అనే సూత్రమును [illegible] పెట్టుకొని, క్రమ సుగతముగ పరిహారముల స్కేలుతగ్గించుతుంటూ, గొప్పప్రమాణం రెండులక్షల రూపాయలకు మించకుండా చూడటం అవసరం.

దీనికి సంబంధించి మరికొన్ని ముఖ్యప్రశ్నలు 1802 లో ప్రభుత్వమునకు జమీందారులు చెల్లించు పేష్కషు నిర్ణయింపబడియేవున్నది. కాబట్టి మొత్తం జమీందారీఆదాయంలో పేష్కష్ వాటా యెంతో నిర్ధారణైవున్నది. కాబట్టి పేష్కష్ ప్రాతిపదికపై జమీందారు ఆదాయము నిర్ణయముగావాల.

ఇక మరొక ముఖ్యవిషయం. స్వంతకమతం భూములంటూ, వేలకొద్ది యకరాలను జమీందారులు దురాక్రమణ చేసుకున్నారు. బంజరులను తమ తాతగారిసొత్తులాగా, అమాయక రైతాంగానికి విక్రయించి, అక్రమంగా ధనరూపక ప్రతిఫలం పొందుతున్నారు. ఈఅట కట్టించాల. అక్రమంగా విక్రయింపబడిన బంజరులను తిరిగి బంజరులుగా ప్రకటించుతూ, జమీందారుకు ముడుపుచెల్లించుకొని, విక్రయం పొందిన రైతులకు వడ్డీతోసహా డబ్బు ముజరా యిప్పించాల. జమీందారు స్వంతసాగుబడి కమతము గూడ మొత్తం100 యకరాలో 50 యకరాలో మించివుండగూడదని నిషేధిస్తూ, అదనపు స్వంతకమతం భూములను ప్రభుత్వం వశపరచుకొని, రైతుల పరస్పర అంగీకార, ఆమోదములపై " యేకఖండము భూమి "గ మార్పుజేసి, " ప్రదర్శక సమిష్టి వ్యవసాయ క్షేత్రములు "గ వాటిని ప్రభుత్వమే నిర్వహిస్తూ, సహకార వ్యవసాయ పద్ధతికి ప్రత్యక్షప్రోత్సాహమివ్వాల.

కాకిగుడ్డలకు యిక కంట్రోల్ లేదు.

సంయుక్తరాష్ట్రంలో సమిష్టి వ్యవసాయం

సంయుక్తరాష్ట్రంలో జమీన్దారీలను తీసేసి భూములు నన్నిటినీ పంచాయతీలక్రిందకు తీసికొని రష్యాలోవలె సమిష్టి వ్యవసాయంచేయుటకు కొన్ని జిల్లాలలో ప్రారంభించేశారు. వారంతటవారు భూస్వాములు పంచాయతీలకు తమభూములనుఅప్పచెప్పాల. అలాకాకుంటే బలవంతంగానే లాగేస్తారు. సుమారు 700 గ్రామాలు యిప్పటికి పంచాయతీల క్రిందకు వచ్చాయి. ఫలితం విజయవంతంగా కనిపిస్తున్నది.



" భారత దాస్యవినాశాయా
భవ్యరూపాయ మంగళం"

ప. గోదావరి కా. ఎలెక్షన్.

రేపు 10 తేది తణుకు టౌనుహాల్లో పశ్చిమ గోదావరి కాంగ్రెస్ యెలెక్షన్ మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుంది. —ఆం. రా. కా.

నేడిమారింది!

ఆంధ్రరాష్ట్ర జమీన్‌రైతు, ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతు మహాసభలు: 16-10-46 ఒంగోలు జయరాంటాకీస్‌లో

**

ప్రారంభకులు:
గోగినేని రంగనాయకులుగారు
గోగినేని లక్ష్మీనారాయణగారు

అధ్యక్షులు:
నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
అరికెపూడి రామనాథంచౌదరిగారు

ఇనాంరైతుల మహాసభ ఉదయం 8.30 నుండి 11 వరకును, జమీన్ రైతుల మహాసభ 11-30 నుండిన్ని జరుగును.

ఇరువురికష్టాలగూర్చి చాలసూచనలు చేయవలసివున్నవి. అందరు పాల్గొనప్రార్థన.

నాగినేని వెంకయ్య.
ఆహ్వానసంఘాధ్యక్షులు.

జమీన్దారీల రద్దు

మన రివిన్యూమంత్రి గారి ప్రకటన,

జమీన్దారీ విధానాన్ని రద్దుచేసేబిల్లు యీసారి (డిసెంబరు) అసెంబ్లీసమావేశంలో పెట్టవచ్చునని, ఈలోపుగ దానికి అ॥ భా॥ కాం॥ పార్లమెంటు కమిటీ అనుమతి పొందవలసి యున్నదని మంత్రి కళంబు గారు చెప్పినారు.

ఆడవాళ్ల సంతోషం

అక్టోబరు లే 2 వ నుండి మద్రాసు రాజధానిలో చిత్తూరు, కడప, కర్నూలు, బళ్లారి అంటే 50 వేల చదరపుమైళ్ల వైశాల్యమున మద్యనిషేధం అమలు జరుపబడింది. దీనికిగాను ముఖ్యంగా త్రాగుబోతుల భార్యలు ఎక్కువ సంతోషపడుతున్నారు.

మద్య పరగణాల్లోను, బీహారులోను ఇంచుమించు సగంభాగం గాంధిగారుపుట్టిన అక్టోబరు 2 తేదినుండి మద్యనిషేధం అమలుపెట్టారు.

ది మెట్రోపాలిటన్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(హెడ్ ఆఫీస్: కలకత్తా)

ఇదేవయస్సుగల కంపెనీలన్నిటిలో మిక్కిలి అభివృద్ధికోనున్న యిండియాదేశపు భీమాకంపెని

1945 సంవత్సరములో గమనించదగిన అభివృద్ధి.

యిన్స్యూరు చేసినమొత్తము	....	రు.	7,3400000 లకు పైగా
యీసంవత్సరం	....	రు.	3,2000000 లకు పైగా
ఆస్తి మొత్తం	....	రు.	2700000 లకు పైగా
జీవఫండు	....	రు.	6600000 లకు పైగా

అన్ని వివరములు యీక్రింది వారికి వ్రాసి కనుగొనవచ్చును.

జి. సింహాద్రిరావు
యిన్‌స్పెక్టర్ ఆఫ్ ఏజంట్సు
కందుకూరు — నెల్లూరుజిల్లా.

★

మద్రాసుబ్రాంచి
52-53 తంబుశెట్టివీధి
జి. టి. మద్రాస్.

స్వర్ణోత్సవ - ఆగమన సందర్భంలో



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము

ఏబది ఏండ్లుగ ప్రజాలోకము నకు అమూల్య సేవచేయుచు, ప్రజల ఆరోగ్యమును పెంపొందించుచు, ఆనంద సంతృప్తులను కల్గించి, ప్రజానురంజకమైనదని వెల్లడించుటకు గర్వించుచున్నాము.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
టి. నగర్ ... మద్రాసు.

EASTERNS 379

ప్రమేహభాస్కర (రిజిష్టర్డు)
సమస్త మూత్ర వ్యాధులు, మేహవాతలు, గ్రంథులు, వ్రణములు, కరిమేహము, ప్రారంభకుష్ఠు మున్నగు వ్యాధులను హరించుటలో వజ్రాయుధము. గుణహీనమని రుజువు చేయువారికి రు 100/లు బహుమానము. మాకేటలాగు ఉచితముగా పంపబడును. వెల (1నెల) 120 మా. రు 8—0—0 లు పోస్టుఖర్చులు వగైరా ప్రత్యేకము.
అడ్రస్:—విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

యోగరత్నాకరము
ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0
(ఖర్చులు ప్రత్యేకము)
గ్రంథములు దొరకుచోటు:
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం-దండువారివీధి, నెల్లూరు.
డాక్టర్ కింతంమెట్టు విష్ణువర్ధనరావుగారు,
గవర్నరుపేట బెజవాడ లోను.

నెల్లూరులో వేణుగోపాలస్వామి దేవాలయ హరిజన ప్రవేశోత్సవము

పుణ్యదినముగా - కన్నులపండుగగా - దేశోద్ధరణకు నిరాటంకముగా - విజయోత్సాహములమధ్యన హరిజన శాసనసభాధ్యక్షులు - శివషణ్ముగంగారు దేవాలయ కవాటముల దెరచారు.

మద్రాసు శాసనసభాధ్యక్షులు

ఏకాదశావతారం— గాంధీమహాత్ముడు ధృవించిన పుణ్యదినం—అక్టోబరు 2 తేదీ—నెల్లూరు వేణుగోపాలస్వామివారి ఆలయములోనికి హరిజన ప్రవేశము కన్నులపండువుగా జరిగింది.

దేవాలయంముందు బ్రహ్మాండమైన పందిరినిర్మించబడింది. అధ్యక్షప్రభృతులకు వేదికనున్ను, ప్రేక్షకుల కూర్చొనుటకు చాపలు యేర్పాటుచేశారు. కుర్చీలగలంతా తీసివేసినందుకు హాయిగావుండింది.

సా॥ 3.30 కు మంత్రులు కోటిరెడ్డి శివషణ్ముగం గార్లు విచ్చేశారు. కోటిరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. మన హరిజన శాసనసభ్యులు కమలం షణ్ముగంగారు దైవప్రార్థనచేశారు. ఆప్రార్థనలోనే జహాదక్కాగా దైవసంభూతుడు గాంధిమహాత్ముని వుద్బోధ, హరిజన దేవాలయ ప్రాశస్త్యము యిమడబడి యిక దీనిమీద యితర వుపన్యాసాలనవసరంగదా అనిపించింది.

కోటిరెడ్డిగారి ఉపన్యాసం.

తరువాత అధ్యక్షులు కోటిరెడ్డిగారుపన్యసిస్తూ నెల్లూరుజిల్లాలో ఈప్రశస్తమైన వేణుగోపాలస్వామివారి దేవాలయమున గాంధిగారి 78 వ జన్మదినమున మన శాసనసభ అధ్యక్షులు హరిజన ప్రముఖులు శివషణ్ముగంగారిచే హరిజన ప్రవేశోత్సవం జరగడం మనకెంతో ఆనందప్రదసమయం అన్నారు. యింకా: గాంధిగారిఆశయం హరిజన దేవాలయప్రవేశము. అదిలేని ఆలయాలకు వారుపోరు. దక్షిణదేశమంతా యీపని జరిగిపోయింది. ఇక మనప్రాంతంలోనే కొరవ. ఈ దేవాలయాల్లో మాత్రం దేవుడు కూర్చొనుంటాడనికాదు. కొందరు శాస్త్రజ్ఞానంలేనివారు తమ ధ్యానమును దేవునియందు కేంద్రీకరించుకునేదానికి యివి సాధనాలుగావుండవచ్చు. హరిజనప్రవేశ నిషేధము యెక్కడా శాస్త్రాల్లోలేదు. ఇది ఆలవాట్లలో వచ్చిందే. ప్రపంచాన్ని సృష్టించినదేవుడు హరిజనులను నిషేధించివుంటాడా? మమ్ములెందుకు నిషేధించారంటే మనం జవాబుచెప్పలేకున్నాం. ఈఅన్యాయం యిక జరగకూడదు. అమెరికా, ఆఫ్రికాల్లో తెల్లవాళ్ల భేదబుద్ధినినిందిస్తూ మనమిక్కడ యీపని చేయడం తెలివితక్కువ. మనమిప్పుడీకార్యం చేయడము చాలపుణ్యం. వీన్ని ఒనగూర్చిన దేవాలయ ట్రస్టీలు ధన్యులు. ప్రజలసమ్మతివుంటే యీ అటంకాలు ఏమిచేయగలవు? సర్కారుమాత్రమేమి చేయగలదు? అసలు సర్కారంటే ప్రజాభిప్రాయమేగదా. అంటూ తమప్రసంగాన్ని విరమించారు.

శివషణ్ముగంగారు.

తర్వాత శివషణ్ముగంగారు వందేమాతరంతో తన వుపన్యాసాన్ని ప్రారంభించారు: హరిజన దేవాలయ ప్రవేశము దేశోద్ధరణకు విచ్చేసినంటిది. యీపని మీరు చేయుచున్నందుకు కృతజ్ఞుణ్ణి. రంగనాయకులస్వామి దేవాలయంలోగూడ త్వరలో జరుగుతుందనుకుంటాను. హరిజన ప్రవేశంలేని దేవాలయాల్లో దయ్యాలుంటవని గాంధిగారి అభిప్రాయము. దేవాలయాల్లోనే దేవుడుంటాడా అంటారు కొందరు. క్రైస్తవులు, మహమ్మదీయులు, చర్చిలు మసీదుల్లోకి వెళ్లి ఎందుకుప్రార్థనలుచేస్తారు? ఏకాగ్ర ధ్యానమును లగ్నంచేసికునేందుకు అనుకూలంగా వుంటేలందుకే వుండవచ్చు.



శివషణ్ముగం పిళ్ళెగారు.

మనయిండ్లు సుమారు 60 మందిదాకవున్నారు. వారిలో నందుడు హరిజనుడు చాలగొప్పవాడు వీరందరు దేవునికిప్రియులు. వీరికి దేవాలయాలలోకి పోవుటకు హక్కులేదా? భక్తులు యెంతదూరంలో యేవైపుతిరిగి పిలిచినా ఆవైపుకు దేవుడు తంత్రిప్పుతాడు. అంటూ యీహరిజన ప్రవేశ కార్యసాధనకు ట్రస్టీలను ప్రశంసించారు.

తరువాత మాలవరకు పోటీలకు వారిచేత బహుమతులొసగబడినవి.

కొల్లా తాయారమ్మగారు.

తర్వాత కొల్లా తాయారమ్మగారుపన్యసిస్తూ: స్త్రీలకు యిది సర్వసమ్మతమైనపని. వేదకాలంనాడు అస్పృశ్యులులేరు. జాతులు నాలుగేవుండేవి. అవిప్పుడులనుబట్టి తరగతులన్నమాటే. ఆహారం తగ్గేకొద్దీ యీ తేడాలొచ్చాయి. ఈ తేడాలు, అక్రమాలు జరిగితే నేను అవతరించి శిక్షిస్తానని దేవుడుచెప్పాడు అలాగే యిప్పుడు 11 వ అవతారం గాంధిగాపుట్టాడు కాబట్టి జాగ్రత!

మరిన్ని దేవాలయాలు దక్షిణలద్వారా డబ్బుగుంజి దర్శనాలు తినేందుకుగాదు. దేవాలయమంటే అందులో గ్రంథాలయం, వైద్యాలయం, అనాథాలయం, విద్యాలయం మున్నగువంటాలయాలమంచి ప్రజలకు పకరించేట్టుచేయాలి. అసలవుండేనే దేవాలయం. ఆప్రకారమీట్రస్టీలుచేయాలి. ఈ దేవాలయాదాయంలో 99 పాళ్లువిద్యాభివృద్ధికి వినియోగించి శివషణ్ముగం లాంటిశాసనసభాధ్యక్షుల తయారుచేయాలన్నారు.

పొణకా కనకమ్మగారు.

తరువాత పొణకా కనకమ్మగారు తాయారమ్మగారి ఉపన్యాసాన్ని బలపరుస్తూ: ఈ వేణుగోపాలదేవాలయ హరిజనప్రవేశకారణకర్త-మూలపురుషుడు పొట్టి శ్రీరాములుగారి ఉపవాసదీక్ష సుగ్గడించి వారికి ధన్యవాదములు తెలిపిరి.

రాజగోపాలాచారిగారి సందేశము.

ఇంతలో కేంద్రప్రభుత్వమ్మంత్రి సి. రాజగోపాలాచారిగారు తంతిద్వారాపంపిన ఆశీర్వాదాన్ని చదివిరి.

తర్వాత శివషణ్ముగంగారు ఆలయ కవాటముల తెరిచారు. హరిజనులు స్త్రీలు పురుషులు పూలదండలతో, హరిభజనలతో జయధ్వానములు చేసికొంటూ కన్నులపండువుగా వేణుగోపాలస్వామిని దర్శించుకొని తీర్థప్రసాదములబొందిరి. అందరూ చూచుచుండిరి. దేవుడు మైలపడలేదు.

—మా. వి.

మీకే పుస్తకములు కావలసినను
వేంకట్రామ అండ్ కో.
పబ్లిషర్స్ బుక్‌సెల్లర్స్ & స్టేషనర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఆంధ్రమహిళామహాసభ
6—10—46
నెల్లూరు పురమందిరాన
※
మంత్రిగారగు అంచంట రుక్మిణమ్మగారు అధ్యక్షత వహింతురు.
*
గోగినేని భారతీదేవిగారు పతాకోత్సవం.
కడప రామసుబ్బమ్మగారు ప్రారంభోత్సవం
*
స్త్రీలెల్లరు పాల్గొని మహాసభను విజయవంతము జేయండి.
*
ప్రతినిధులకు వసతులేర్పాటు చేయబడును
రుసుం రు 2 లు.
5, 6 తేదుల స్టేషనువద్ద స్వచ్ఛంద సేవికలు వచ్చియుందురు.
పొణకా కనకమ్మ,
అధ్యక్షురాలు-ఆహ్వానసంఘం.

ఆదరించండి

నెల్లూరుజిల్లాలో పల్లెపాడు పినాకిని ఆశ్రమమును కనిపెట్టుకొని 25 సంవత్సరాలనుండి కాంగ్రెసు, ప్రజాసేవచేస్తూ అష్టకష్టాలు పడుతుండే రెంటాల కృష్ణమ్మ పేదరంపతుల తెలియనివారుండరు. ప్రస్తుతము కృష్ణమ్మగారి అనారోగ్యంగా నెల్లూరు పెద్దాసుపత్రిలో చికిత్సపొందుచున్నది. యీ త్యాగశీలురాలికి యథోచిత సాయంచేయండి.

వారితరపున:—
పొణకా కనకమ్మ.
C/o జమీన్‌రైతు - నెల్లూరు

హిందూ మహమ్మదీయ ఐక్యతకు విజ్ఞప్తి.

హిందూముస్లిం సోదరులారా!

మనలోమనకు కలతలు, కొట్లాటలు పెట్టవలెనని కొందరు రహస్యంగ ప్రయత్నిస్తున్నారు. కాని యిటువంటివేవీ జరుగకుండ అందరం ప్రశాంతంగ తారివారి పనులకు వెళ్లచుండేదానికి దిట్టమైన కట్టుదిట్టలను చేయవలెననే కోరికతో జిల్లాఅధికారులమునేము 16 తేదీ కూడి ఆలోచించుకొని అందరూ యీవిషయమై శ్రద్ధవహించి కృషిచేయాలనుకున్నారు. వార్డులలో సభలుపెట్టి ప్రచారం చేయవలెననుకున్నాము. చిన్నలు పెద్దలు తోడ్పడి మనవూరికి చెడ్డపేరు రాకుండాచూడండి.

ఆహారపదార్థములు దొరకని యీరోజుల్లో కలహాలు పెట్టుకుంటే మనస్థితి ఘోరమైపోతుంది. స్వానిటివ్‌పోలీసులు మనందు మొన్ననే పడిలారు. వీరికి మనం అనవసరంగా పన్నుకట్టినాము. మనకు అవమానముగదా?

మనకు కత్తులతో చెల్లాటము, అక్రమంవద్దు. అశాంతి తేవద్దు. అందరూ తోడ్పడి మనపట్టణానికి హానికలుగనీయకండి.

బి. గోపాలరెడ్డి, యం. యల్. ఏ. ప్రెసిడెంటు జిల్లాకాంగ్రెసుకమిటీ. 2. మహమ్మద్ రఫీసుద్దీన అహ్మద్ అన్సారీ, యం. యల్. ఏ. ప్రెసిడెంటు డిస్ట్రిక్టు ముస్లింలీగు. 3. వైదా సుబ్బరామయ్యశెట్టి, ప్రెసిడెంటు హిందూమహాసభ 4. ఏ. సి. సుబ్బారెడ్డి ప్రెసిడెంటు టౌనుకాంగ్రెసుకమిటీ. 5 యస్. మహబూబ్‌ఖాసాహెబ్. ప్రెసిడెంటు ముస్లిం అంజుమాన్, నెల్లూరు. 6. 3. రామనాథం, [illegible], హిందూమహాసభ. 7 గులాంసర్‌దర్, [illegible] డిస్ట్రిక్టు ముస్లింలీగు. 8. అబ్దుల్ సలాంసాహెబ్, మునిసిపల్‌కౌన్సిలర్. 9. కె. యల్. నారాయణరావు, బి. ఏ. బి. యల్. సెక్రటరీ. డిస్ట్రిక్టుకాంగ్రెసుకమిటీ. 10. దువ్వూరు రామమూర్తి.

లోకాభిరామాయణం

* ఖబర్దార్! జాత్యహంకారం సహించము.

* గౌతులచ్చన్నను లేబర్ రంగానికి పంపండి.

* ఇదే విప్లవం - మనం విప్లవం మధ్యలోనే వున్నాం.

* ఇంతవరకు స్వయంప్రకాశం - ఇప్పుడు గాంధీప్రకాశం

* ప్రపంచంలో మనస్థాయి వేయిరెట్లు హెచ్చింది.

—చుండి జగన్నాథం.

స్వతంత్రభారత్ ఏర్పడింది. స్వతంత్రభారత్ ఏర్పడింది. వైస్రాయి వేవెల్, ఇండియామంత్రి, బ్రిటిష్‌పార్లమెంటు, బ్రిటిష్ మంత్రివర్గం, బ్రిటిష్‌సామ్రాజ్యవాద తాంత్రికకూటం, ప్రాపంచక అధికార ప్రాబల్యం—ఈ అరిషడ్వర్గమును జయించి మన రాజకీయ సర్వనేత జవహర్ తన విదేశాంగ వ్యవహారాన్ని నడాయిస్తున్నాడు.

తూర్పు ఆఫ్రికాలో శ్వేతముఖుల ఇన్నూరెన్ను కంపెనీలోన్వేచ్చ. మన భారతకంపెనీలకు విరోధం కలిగిందని తెలిసినవెంటనే, కేబిల్ వెళ్ళింది. ఖబర్దార్! న్యాయంకల్గించండి! జాత్యహంకారపుచర్యలు సహించనని నెహ్రూప్రభుత్వం తెలియజేసింది. ఇంత శీఘ్రంగా ఢిల్లీలో ఇదివరకెన్నడూ సంచలనం కలగలేదట. ఇదివరకున్నది ఎద్దుబండి, ఎనుబోతు, ఇప్పుడున్నది వాయువేగ, మనోవేగములతో నడచేనే రైనెమోలాంటి వ్యక్తి.

ఇండోనేషియాను గుర్తించాం. బర్మాలో అంగ్‌సాన్ హాయి లేరైనాడు. బ్రిటిష్‌వారు బర్మాను ఇండియానుండి వేరుచేసి, నాటకమాడినారు. కాని వారి దురదృష్టవశాత్తు రెండుదేశాలలో ఇంచుమించు ఒకే రాజకీయపరిణామం కల్గింది. ఆగ్నేయ ఆసియాలో వారికిక మిగిలింది మలయామాత్రం. అదీ రేపోమాపో బర్మా దారిపడుతుంది. బ్రిటిష్‌బోర్నియో జావా దారిపడుతుంది. ఇండోచైనా మరోదారిన వెళ్లుతుందనే నమ్మకంలేదు. ఇనక కనీసం క్విట్ ఆగ్నేయ ఆసియా నినాదం విజయవుతుంది.

కాంగ్రెస్‌సంస్థ ఈతరుణంలో మరింతబలీయం కావలెను. ఢిల్లీలో ప్రజాప్రతినిధి పరిషత్తే నెహ్రూ ప్రస్తావించిన 'యుద్ధరంగం' కావచ్చును. అక్కడ మనబలం సంపూర్ణంగా కాంగ్రెస్‌వెనకన వుంటేగాని ప్రయోజనం సిద్ధించదు. అఖిలభారత కాంగ్రెస్‌కార్యదర్శులు కష్టపడి పనిచేస్తున్నారు. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులను పిలిచి పనిజరిగేసంగతి మాట్లాడినారు.

మన రాష్ట్రసంఘం ఇకనైనా గౌతు లచ్చన్నను స్వేచ్ఛనొసంగి, లేబర్ రంగంలోకి పంపవలెను. లేబర్‌రంగంలో మనం ఆంధ్రదేశంలో ఎక్కువకృషి చెయవలెను. అక్కడే రాష్ట్రసంఘం తక్కువకృషి చేస్తున్నది. ఇక ఆలస్యంకూడదు. తక్షణం కాంగ్రెస్ లేబర్ శక్తులన్నిటినీ సమీకరించి, కదనడపవలెను. అక్కడక్కడ స్వతంత్రంగా కాంగ్రెస్‌సేవకులు దివ్యమైన కృషిచేశారు. అభినందులు. రాష్ట్రం పూనుకోవాలె.

విప్లవము రావాలె, విప్లవంరావాలె, విప్లవజ్వాలలే విశ్వమున నిండాలెనని కవి గానంచేశాడు. ఇదిగో, ఇదేవిప్లవం, విప్లవ మధ్యంలోనేవున్నాం మనం అని జవహర్‌లాల్‌నెహ్రూ అంటున్నారు. నిజమే ఆమాట, మన విప్లవశక్తేగాని, వైస్రాయి దయాదానము నెహ్రూకు పట్టాభిషేకం చేయలేదు.

ఈవిప్లవాన్ని పెంపుచేయాలె. సామాజికంగా ఇది ప్రస్ఫుటంకావాలె. పరిపూర్ణంగా, భారతజీవి ప్రతి ఒక్కరు స్వేచ్ఛజీవియై వర్తించగల మహదవకాశాన్ని పొందవలెను. అదే మనధ్యేయం, తక్షణలక్ష్యం

నెహ్రూ, ప్రకాశం, నీవూ, నేను, అందరంకలిసి ప్రపంచ సామ్రాజ్యవాదంతో తలపడినాము. ఇదీ ఈనాటి మనస్థితి.

ఇంతవరకు స్వయంప్రకాశమైన మూర్తి నేడు గాంధీప్రకాశమైనది. అన్ని రాష్ట్రములకన్న మనమే ముందున్నాము. ఈతీర్థం శంఖంలో పోసినదేగనక, శంఖుతీర్థం ప్రకాశానికి ప్రసాదం కాలేదనే పిర్యాదు లేకుండాపోయింది. ఇక ఆంధ్రంఅంతా ఏక కాటిపైనవడిచి, ప్రజాహిత కార్యక్రమాలతో నడ్డుకలిసి నడుముకట్టి బిగించింది. తమకూ ఆంధ్రావనికి పేరుతెచ్చేదనని పెద్దలమూ, పిన్నలమూ ఇందుమూలంగా వేడుకొంటున్నాము.

మౌలానా ఆజాద్ మధ్యప్రాచ్యానికి, ముసల్మాన్ ప్రపంచానికి భారతరాయబారిగా పోతున్నారు. రష్యాకు కృష్ణమీనన్ వెళ్తారు. తన్నా ఒంటరివారైపోతారు. హయాజామాట వింటారా, కృష్ణమీనన్ మాటలను మొలటోవ్ పాటిస్తారా! ఎవరిస్నేహం ఎక్కువ అతికి! స్వతంత్రభారత ప్రతినిధి గౌరవప్రస్తావన రామస్వామి మొదలియార్‌తో అన్నటువంటి మొలటోవుకు నేడు పరీక్షవచ్చింది. మొలటోవ్ నిజమెరుగును. జాగ్రత్తబుద్ధి కర్తవ్యపరాయణుడు. ఇటు ముస్లింప్రపంచం, అటు రష్యా భారతదేశానికి ఒక్కనిమిషంలో సన్నిహితమైపోతున్నవి. ప్రపంచంలో మన స్థాయి వేయిరేట్లు హెచ్చింది.

జయహో జవహర్! జయజయ జయహో!

వైద్యం

స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు.
—ఆయుర్వేదాచార్య.

అంజనాదికంబులైన కార్యంబులా
రోగ్యరక్షకములు, రోగహరము
లనుచు, నిరుదెరంగులగు నందు, నారోగ్య
రక్షకములె, యిచట ప్రస్తుతములు.

నస్యమనగనేరు నరుల దబ్బులలో
కొని పీల్చు ముక్కుపొడుముగాదు
తలకు నెత్తిరోగములు చేరకుండగ
చేరినవినశింప జేయుమందు.

అంజనంబుగూడ నసుదినమంగనల్
గనులకెట్టుకొనెడు కాటుకంచు
నెంచబోకుడెవుడు, దృష్టికిపాటవం
బమరజేయుమందె యంజనంబు.

అట్టులె తెలియందగు, నీ
ప్పట్టున ప్రస్తుతపు ధూమపానంబనగా
జట్టులు బీడీలును సిగ
రెట్టులు మొదలైన లాహిరీల్గావనుచుకా.

కావి నేటివారు కావించు నన్యథా
మాంజనాదికముల యందునైన
మదనెరింగి తగినయట్లు సేవించిన
సుగుణముల నొసంగు చొప్పుకలదు.

ప్రతివారికీ పండ నిల్లు

తినటండి, కట్టబట్ట, పండసల్లు ఇవి ముఖ్యావసరత్రయం. మొదటి రెంటివిషయం లోకంలో పరిశీలన జరుగుతున్నది. మూడవసంగతి చాల క్లిష్టమైనది. బ్రిటన్‌లో ఇందువల్ల గొప్పగొడవ బయలుదేరినది. గొప్పవారిఇండ్లలోకి కూలీసోదరులుకొందరు కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో వెళ్ళి లండన్‌లో బైఠాయిస్తున్నారని వింటిమి. మునుపు రెండుశతాబ్దాలకుపూర్వం సర్ క్రిస్టాఫర్ రెన్ చెప్పినప్రకారం లండన్ నిర్మాణమైవుంటే, ఆరోగ్యజీవనంగల లండన్ నిర్మితమయ్యేది. క్రిక్కిరిసివుండే కాపురాలులేకుండా కుటుంబాలు సుఖకర గృహములలో నివసించేవి. కాని ఆనాటి బ్రిటిష్‌పరిపాలకుల దూరదృష్టిలేమి, అవతకం కుదరలేదు.

మనదేశంలో కృష్ణచంద్ కమిటీ ఒక గృహనిర్మాణ పథకాన్ని తయారుచేసింది. మద్రాస్ లేబర్‌మంత్రి గిరిగారు ఇందులో శ్రద్ధవహించి, పథకాన్ని వివరించినారు. ఇపుడు నెహ్రూప్రభుత్వం దానిని సత్వరంగా అమలుజరపాలని యోచిస్తున్నది.

స్వీడెన్‌లో సామాన్యజనానికి చక్కనిఇండ్లు లభ్యమైనవిధం పరిశీస్తే, మనకు అందులో గుణపాఠం కలదని మావిశ్వాసం. అక్కడి గృహనిర్మాణనిపుణులు, సహకారసంస్థలు కలిసి కృషిచేసి జనసామాన్యానికి పుష్టికరమైన తిండి, ధరించేటందుకు మంచివస్త్రంమాత్రమేకాకుండా కాపురానికి హాయిగా వుండే ఇండ్లు కట్టించడం జరిగింది.

స్వీడెన్ ప్రధాననగరం స్టాక్‌హోమ్. గృహనిర్మాణ నైపుణ్యంలో ప్రపంచంలోకెల్లా దానిది ప్రథమస్థానం. గత ఏడు సంవత్సరాలుగా యూరప్—అమెరికా దేశాలలోని కర్మాగారాలు యుద్ధసాధనములను తయారుచేస్తూవుండగా, స్వీడెన్ గృహనిర్మాణ నిపుణులు మంచివసతిగల ఇండ్లను కట్టడానికి దేశంలో గొప్ప పరిశ్రమను ప్రోత్సహించారు. కొద్ది, గొప్ప ఆదాయంగలవారి కందరికీ తగునైన ఇండ్లను కట్టించేటందుకు పూనుకున్నారు. నిరుతున్నారు. ఆదృశ్యాన్ని వీక్షించేటందుకు అనేకదేశాలనుంచి గృహనిర్మాతలు వెళ్లుతున్నారు.

ఇండ్లవద్దనే సహకారసంస్థలైన దుకాణాలుంటవి. గృహిణికి విశేషం శ్రమలేకుండ కొత్తగాకట్టిన ఈ 'ఎస్టేట్ల'లో కొన్నిభాగాలలో శిశుసంరక్షణ కేంద్రాలున్నవి ఈ సంరక్షణకు దార్ని రోజుకు కి అణాలు మొదలు ఒకటిన్నర రూపాయవరకు వుంటుంది. బిడ్డల పెంపకంలో ప్రతి దాదికి కనీసం రెండు సంవత్సరాలు శిక్షణవుండవలెను.

ఇండ్లలోని మురికిని ఒక చిన్నతొట్టిలోవేస్తే, రబ్బర్‌గొట్టంద్వారా, అది బయటికిపోతుంది. ఇల్లాలికి చాకిరేవుకూడా తప్పింది. 'ఎస్టేట్'లోనే లాండ్రీ వుంటుంది. (లాండ్రీ = చాకలిశాల).

జీతంలో లేక సంపాదనలో నాల్గోవాటి ప్రతివారుమిగిలిస్తే, సేవింగ్స్‌బ్యాంక్‌లో బోలెడంత డబ్బుచేరుతుంది. దానితో సహకార గృహనిర్మాణ సంస్థను నెలకొల్పడమైనది. ప్రభుత్వంకూడా అది ఇస్తుంది. అద్దెకొండలవసిలి, 'స్వంత' ఇంటిలో చేరేవారిచ్చే అద్దెలడబ్బు కూడివస్తుంది. మరిపేద గృహస్థులకు, ప్రభుత్వం గృహప్రవేశనిధిలోనుంచి ఋణమిస్తుంది. ఈవిధంగా అద్దెకొంపలుమాని స్వగృహప్రవేశంచేయడం స్వీడెన్‌లో సర్వజనములకమైపోయింది.

—లోకసంచారి.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

డాక్టర్ వెంకట్స్

చర్మరంజన్

(రిజస్టర్డ్)

చర్మరోగములకు

చర్మరంజన్‌డిపో నెల్లూరు

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బూటీలు ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలో నున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టర్ : ధనంజయనాయుడు,
శిఖరంవారివీధి - నెల్లూరు.



బిటా కేఫిన్

తలనొప్పి మాత్రలు

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, ఋతుబహిష్టునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.

పొట్లం 3 మాత్రలు 1 అణా.



బిటాలాక్స్

(చాకలెట్టు భేదిమాత్రలు)

సుఖవిరేచన నౌషధము

ఇది చాక్‌లెట్ భేదిమాత్రలు, సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా.

అన్నిచోట్ల దొరకును.

తయారుచేయువారు

BOMBAY TABLET MFG. CO.,
P. O. Box 2092, BOMBAY.

కావలి డి. ము. కోర్టులో.

స్మాలు నెం. 123/1943. ఇ. పి. 57/1946.

వాది: తిరుమూరి పిచ్చిరెడ్డి సాకిన్ దువ్వూరు తా॥ కోవూరు.

ప్రతివాది: షేకు ఖాజామియ్యా సాకిన్ ముత్తుకూరు పోలీసుస్టేను 1909 షేకు మహబూబ్‌సా ఇంటిలోవుంటారు. తా॥ నెల్లూరు.

ప్రతివాదితాలూకు ఈక్రిందివ్రాసినదాఖలా స్థిరాస్తిని 14-10-1946 వ నదరు కోర్టుయెదుట యేలం వేయబడును.

ఆస్తి వట్టి.

నెల్లూరుపంచాయితీ దిస్ట్రిక్టుయిలాకా బుచ్చిరెడ్డిపాళెం సబ్‌రిజిస్ట్రారులోచేరిన కోవూరుతాలూకా దువ్వూరుగ్రామంలో ప్రతివాది కాపురంచేయు యింట్లు. ఖాళీస్థలముకు హద్దులు: తూర్పు గట్టుపల్లి వెంకటశేషయ్య వగయిరాల స్థలం, గ్రామ పుమ్మడిస్థలం కొంతవరకు. దక్షిణం నయ్యదు మస్తాన్‌సాహెబు దార్జిగోడ కొంతవరకు, నయ్యదు మవులాసాహెబు వగయిరాల ఖాళీస్థలం కొంతవరకు. షేకు నదారుసాహెబుయిల్లు. పడమర నయ్యదు మవులాసాహెబు వగయిరాల ఖాళీస్థలంలోకిపోవుదారి. ఉత్తరం రాజవీధి. యీ హద్దులలోని పైకమువరచిన 4 అంకణముల మిద్దెయున్ను. మిద్దెముందువుండు కల్లికోట పెంకుటసారాలు 2 అంకణములున్ను. 7 అంకణముల పూరియిల్లురెండున్ను, నదరు మిద్దెకువెనుక 3 అంకణముల పెంకుటిల్లున్ను యీహద్దుకిలోని యింట్ల అడుగుస్థలం వయికప్పుసామానులు ఖాళీస్థలం 45 అంకణములలో ఎ. 84/45 దున క్లయిం ఆర్డరు ప్రకారం విడుదలకాబడిన తూర్పు షేకు ఖాజామియ్యాసాహెబుతండ్రి తాటాకుపూరియిల్లు. దక్షిణం నయ్యదు మవులాసాహెబు ఖాళీస్థలం. పడమర సందుదారి. ఉత్తరం రాజవీధి. ఈహద్దులలోని మిద్దెయున్ను శవంతిన్ని మిద్దెవరండాయున్ను ఖాళీస్థలం మొత్తం 10 అంకణములున్ను కట్టుబడిమిద్దెగారె విలవ 7 అంకణముల పూరియిల్లు, 35 అంకణముల ఖాళీస్థలమున్ను, యిండ్ల అడుగుస్థలం, పైకప్పు సామానుల తలుపుల ద్వారబంధముల దూలముల కిటికీల అలమరల సర్కారుపాట 250 రూ. యేలం 14—10—46.

యం. వెంకటనారాయణ, వాదిప్లీడరు.

నెల్లూరు సబ్ కోర్టులో.

ఇ. పి. 164/45. ఒ. యస్. 58/45.

మారంరెడ్డి రమణారెడ్డి:—వాది.

తక్కెళ్ళపాటి వెంకటసుబ్బానాయుడు:— ప్రతివాది.

రాపూరుతాలూకా పూలుకూరు గ్రామములో ప్రతివాదికి హక్కు. అనుభవంగల యీక్రిందివివరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని యీడిక్రి బాకీకిగాను నెల్లూరు జిల్లాకోర్టువద్ద తే 25—11—46 దిన యేలం వేయులాగున కోర్టువారు ఉత్తరువు చేసివున్నారు. గనుక యిందుమూలమున తెలుపడమైనది.

షెడ్యూలు.

నెం 64 రు పట్టా సర్వేనె 135 రు య 5.80.

డిటో సర్వేనె 172 రు య 3.57.

సీతారామమైకామైను సర్వేనె 137 య 1.55.

కుల్ల య 10.92 ట్లు.

భూములున్నూ, యిందులోని నానాజాతి వృక్షములున్నూ, మైకామైనులున్నూ అందుకు సంబంధించిన సామానులున్నూ. యీలంవాయిదా 25.11.46.

ఆర్. దశరథరామిరెడ్డి,

వాదిఆడ్వొకేటు.

నెల్లూరు జిల్లా కోర్టులో.

ఒ. పి. నెం. 98/46.

పిటీషనర్లు: 1 మల్లెమాల రమణారెడ్డి వగయిరా.

రెస్పాండెంట్లు: పూరేటి వెంకమ్మ వగయిరా.

పాకపూడి గ్రామకాపురస్తులు పూరేటి పెంచలరెడ్డి 25—6—46 తేదిన వ్రాసిన వీలునామా ననుసరించి నక్సెషన్‌సర్టిఫికేటు యిప్పించవలసినదిగా పిటిషనర్లు పిటిషను దాఖలుచేసుకున్నారు. నదరు పిటిషను మీద నోటీసు: మిత్తం 7—10—46 తేదికి వేయబడియున్నది. గనుక అందువిషయమై ఆక్షేపణలున్నయెడల పైవాయిదానాడు పగలు 10 గం॥కు కోర్టుకు హాజరై తెల్పుకోవలెను.

కె. శంకరయ్య, పిటిషనర్ల అడ్వకేటు.

పెళ్లికట్నం రు 30 లు

దరివేంద్ర శ్రీ కిలారి చినముసస్వామినాయుడుగారి కుమార్తె రుక్మిణమ్మను, వరకొండ శ్రీ రాపూరు కేశవులునాయుడుగారి తృతీయ కుమారుడు గోవిందరాజులునాయుడుగారికి తే 27—9—1946 ది (గురువారం) దరివేంద్రలో జరిగిన వివాహసందర్భంలో జమీన్‌రైతుకు కానుకగా వధూవరుల తరఫున చేరి రు 15 లు కట్నం యిచ్చినందుకు కృతజ్ఞులము.

వధూవరులకు మామంగళాశీర్వాదములు.

నెల్లూరు వెంకట్రామానాయుడు, పత్రికాధికారి.

మావిలేఖర్లు మళ్లీగమనించండి.

వ్యాసాలు, వార్తలు పంపేటప్పుడు ఊరు, పేరు, సంతకాలులేకుండా పంపుతున్నారు. పత్రికలో పేరు లేకుండా వేయగలంగాని మీరు వ్రాసిపంపేవాటిలో పేరు చిరునామా, సంతకం లేకుండేమాత్రం ప్రకటించలేము.

—సంపాదకుడు.

జమీన్‌రైతు

వ్యయ, ఆశ్వయుజ. శుద్ధ నవమి

4—10—46 :: శుక్రవారం.

గాంధిమహాత్ముని 78-వ జన్మోత్సవం

అహింసామూర్తి - సత్యపాలకుడు - బ్రహ్మచర్య తపోనిష్ఠాగరిష్ఠుడు - నవయుగనిర్మాత భారతదేశభాగ్యవిధాత గాంధిమహాత్ముని 78-వ జన్మోత్సవము, ఆసేతు హిమాచలము వరకే గాదు, ఖండఖండాంతరములలో గూడ దేదీప్యమానముగా జరిగిపోయినది.

పాశ్చాత్య దేశాల నాగరకమను పేరుతో రుధిరప్రవాహముల స్నానమాడుతున్న యీహింసాయుగంలో ప్రాచీన ఋషి సత్తములగన్న భారతదేశమున అవతరించి ప్రపంచానికి అహింసా సత్యసిద్ధాంత సందేశాన్ని ప్రసరింపజేసి కన్ను దెరిపించిన అవతారమూర్తి.

ఇతరదేశాలు స్వాతంత్ర్య సంపాదనకు శతాబ్దాలుగా నెత్తురుటేర్లలో యీదులాడినగాని గడించలేనిదాన్ని, ఈ సాత్వికమూర్తి 25 సం॥లలో అహింసాసాధనతో కనుచూపుమేరలో మాపెట్టిన రాజకీయ విజ్ఞానైంద్రజాలకుడు.

ఇట్టి బాపూజీ 125 సం॥లే గాదు, సహస్ర వర్షాలు - కాదు అమరజీవిగా వర్ధిల్లజేసి ప్రపంచాన్నంతా తిరుగా యీదురాశా పిశాచాన్నుండి హింసాకాండనుండి, అన్యతలోకాన్నుండి, ఉద్ధరింపజేసి, లోకకళ్యాణాన్ని గల్గించుగాక యని దయామయుడగు భగవంతుని ప్రార్థించుచున్నాము.

రామబ్రహ్మంగారి అస్తమయం

పత్రికారచయిత, సినీనిర్మాత, సినీదర్శకుడయిన గూడవల్లి రామబ్రహ్మంగారి అకాలమరణానికి చింతించనివారుండరు. సమదర్శినిలో సహాయసంపాదకులుగాను, ప్రజామిత్ర కర్తగాను ఒగామండి పత్రికారచనకు దోహదమిచ్చారు. పరవ్వతీటాకీసు, సారథీపిక్చర్స్ లిమిట్సు, కారదా ప్రొడక్షన్సు మున్నగుసినిమాకంపెనీలు నిర్మించి నిర్మాతగా పేరుసంపాదించారు. ద్రౌపదీవస్త్రాపహరణం, మాలపిల్ల, రైతుబిడ్డ, పంతులమ్మ మున్నగు సినిమాలను దర్శకులుగానుండి తనవాల్మీకి పల్లెటూరి దృశ్యాలను చిత్రించి ఆంధ్ర లోకాన్ని మురిపించారు. నేడు సంఘమున్నెదుర్కొంటున్న సమస్యలను గూర్చే తన సినిమాలలో యెక్కువ శ్రద్ధ జూపారు. మాలపిల్లచిత్రం సినీప్రతిభను ముందుకునడిపింది. రైతుబిడ్డ జమీందారుల రోషమాతడాలకు గురియై కాలగర్భంలో కొంతకాలం మరుగువడ్డా చరిత్రాత్మకంగా జమీందారీలలో అనాడు జరుగుచున్న ఎలక్షన్ పోరాటాలను చూపెట్టింది.

కొద్దికాలంలోనే చిరయశస్సును గడించి అనువులంవీడిన రామబ్రహ్మంగారి యాత్మకు శాంతిగల్గుగాక! వారి కుటుంబానికి మా సానుభూతిని తెల్పుచున్నాము.

నెల్లూరు ముచ్చట్లు

జిల్లాకాంగ్రెసు రద్దు.

ఎలక్షను ట్రిబ్యునలువారు జిల్లాకాంగ్రెసుఎలక్షన్ను రద్దుచేస్తూ 24 తేది తీర్పుచెప్పారు. ఆతీర్పు నకలు పర్యంతం వెతికితే నభ్యులు ఒక్కరూపాయి రుసుము చెల్లించలేదుగాబట్టి ఎలక్షనును రద్దుచేసామనే స్వల్ప, అణువు, కారణం తప్పితే పెద్దకారణం కనిపించలేదు. ఎలక్షను జరిపింది జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు వెనుమాక్ల నాయుడు బి. ఏ. శాసనసభ్యులైన రాజకీయ దురంధరుడు. నిజంగా ఆయనపొరపాటుచేసివుండే ప్రక్కన చెవిగొరుకుతుండిన యీ ఆక్షేపణదారులు బొమ్మా శేషురెడ్డిగారి, రామకృష్ణారెడ్డిగారుగాని యీఆక్షేపణను ఎందుకు సరిచేయలేకపోయినారు. లేదా ఎలక్షన్ను అపుడేఎందుకులకాపించలేకపోయినారు. ఒకవేళ బొమ్మా శేషురెడ్డిగారు ఓడితే ఎలక్షన్ను రద్దుచేయించడానికి యీ స్వల్పకారణమైనా నిల్చివుండవలసి వచ్చిందేమో!

మొత్తానికి ట్రిబ్యునలువారు ఏకాల హృదయం చూపకుండా చాల సంకుచితంగా తీర్పుచెప్పారు. ఈ విధంగా ఎలక్షనులను రద్దుచేస్తూపోతే ప్రతిదినమెన్ని కారణాలైనా కనిపిస్తూవుంటవి.

మళ్లీ ఆరునంవత్సరాల జిల్లాకాంగ్రెసు అధిపత్యము, వచ్చే శాసనసభ ఎన్నికలలోగూడా సభ్యత్వము, యిప్పటిజిల్లాబోర్డులోగూడ ఒక మెంబరత్వము, కావాలనికోరే అధికారవ్యామోహ రహితులైన యీమునలిరాజకీయ విజ్ఞాని రూపాయ కట్టుకోకుండ ఈరుసుము యెందుకు ఎలక్షనుజరిపాడో కాంగ్రెసు మార్షలుకోర్టులో నిలబెట్టి ఎందుకు అడుగరాదదు?

* * *

యెలక్షను స్పెషలుఆఫీసరుగా ప్రగడ కోటయ్యగారిని రాష్ట్రసంఘంవారు నియమిస్తూ 17 తేదిలోపల తిరుగా ఎలక్షన్ జరపమని హుకుంచేశారట.

* * *

యీతడవ జిల్లాకాంగ్రెసు అధ్యక్షులుగా శేషురెడ్డిగారికి బదులు బలమైన రామకృష్ణారెడ్డిగారు పోటీ చేస్తాడట.

శాసనసభ్యులకు సలహా.

మనశాసనసభ్యులస్థితి యెవరికివారే యమునాతీరేగావున్నది. జిల్లాలో ముఖ్యంగా నీటిపారుదల సౌకర్యాలు హెచ్చించాల్సినఅవసరం యెంతైనావున్నది ఇప్పుడు నభ్యులు తమతమ తాలూకాలస్థితి చూచుకుంటున్నారేగాని సమిష్టికర అలోచించడంలేదు. యింతటనైనా అందరూకలసి ఒకటిగాచేరి జిల్లానమిష్టిన నీటిపారుదల సౌకర్యాలనుగూర్చి కృషిచెయ్యాల్సివున్నది. గుండ్లకమ్మ, దోరలపువాగు, బొండ్లేరు, మని, నేరెళ్లకాలువ, పాలేరు, మన్నేరు, నిల్లాపేరు, ఉప్పువాగు, బొగ్గేరు, సీరాపేరు, కండ్లేరు, స్వర్ణముఖి కాళిందీనది, పాములకాల్వ, కల్లిపేటకాల్వ, దక్కిలేరు, పంబలేరు, మున్నగునవి యెన్నో జలాధారాలనీరువృధాగాసముద్రంపాలైపోతున్నది. గట్టిగా శాసనసభ్యులు సమిష్టికృషిచేసి వీటినిప్రజలకునకరించేట్టుచేయవలయునని కోరుతున్నాం. ఇదిగాక పెన్నకు సోమేశ్వరమువద్ద అనకట్టకట్టుట, గండిపాలెం ప్రాజెక్టును నెల్లూరికికూడ విస్తరింపజేయుట, సంగమేశ్వర ప్రాజెక్టును నిర్మించుటకు రాయలసీమతో కలసి సమిష్టి కృషిచేయుట నెల్లూరువద్ద పెన్నఅనకట్టను పెంపుచేయుట చేయవలసియున్నది. శాసనసభ్యులు కృషిచేయుదురుగాక!

జిల్లాబోర్డు.

నామినేషన్సు నవంబరు 18, 19 తేదులు. ఎలెక్షను డిసెంబరు 21 వ తేది.

కాంగ్రెస్‌వారు దరఖాస్తు లందుకొనుటకు మళ్ళీ 4 వ తేదివరకు పొడిగించారు.

స్థానికసంస్థల యెన్నికల మూలాన కాంగ్రెసులో వైషమ్యాలు, ఒత్తిడి, పోటీలు యెన్నోవికారాలు కల్గుతున్నవి. త్వరగాతెగిపోతే బాగుంటుంది.

ఒకపక్షంలోజిల్లాబోర్డు ప్రెసిడెంటు పదవికోసరం వంగల్లు కోదండరామరెడ్డి, ఎ.సి. సుబ్బారెడ్డి, రేబాల దశరథరామిరెడ్డి గారలు వాంఛిస్తున్నారు. రెండవపక్షాన బలమైన రామకృష్ణారెడ్డి, బొమ్మా శేషురెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారలు అభిలషిస్తున్నారు. చివరకి వీరందరిలో ఒక్కరికిమాత్రమే యీపదవి లభ్యమవుతుందని మాజోస్యం చెప్తున్నది.

గ్రో మోర్ ఫుడ్

నెల్లూరులో వరి ఆరుగున రాగివేస్తే చాల ఫలకరిస్తుందని మేనకూరు బలరామరెడ్డిగారు సలహాయిస్తున్నారు. యిది బాగున్నది. వరిమీదనే రాగులుచల్లివరికోసివేస్తే రెండుతక్కువసీళ్ళతోనే యీరాగంతాపండిపోతుంది. అధికాహారోత్పత్తికి యిది యెంతైనఫలకరిస్తుంది. ముఖ్యంగాకలిగిరిచెరువు, సర్వేపల్లిచెరువు, నెల్లూరుచెరువులక్రింద యీసలహాపాటించడం ముఖ్యం అవసరం. కలెక్టరు శ్రద్ధవుచ్చుకొని రైతులనందరిని చేర్చి గట్టిగాకృషిచేస్తే యీపని సాధ్యమవుతుంది. గోతులుల వుపయోగాన్నిగూర్చి చేసే లాంఛనప్రాయ ప్రచారంమాదిరికాకుండా వుండాలె.

అధికారవర్గం

కావలి తహసిల్‌దారు మార్కండేయులుగారిని గూర్చి ఒక పూరుపేరులేని ఆప్పుకరపత్రం. మాకందింది ఆయన్ను గూర్చి యింతవరకు పరిపాలనకొంచెం బిగ్గాగావుంటుందని విన్నామేగాని యీకరపత్రం చెప్పేమాటలు మేమువినలేదు. యివి కరుపమంట మాటలక్రింద జమకడుతూ అయినా గట్టిగా విచారిస్తామని హామీయిస్తున్నాము.

మన్నారరావునాయుడుగారు వుద్యోగంనుండి [illegible]మింపబడ్డారు, వీరిస్థానంలో హజూరునిరిస్తాదారుగా మున్సిపల్‌నాటక దబ్బు అపహరణ వ్యవహారంలో పాఠకులకు మాటిమాటికి పేరువినవచ్చిన శ్యాంసన్‌గారి సోదరుల జేకబు గారిని నియమించారు. వీరెలాం

(కొరవ 6.వ పేజీలో)

ఎన్నడు లేని కలయిక.

11—10—46 శుక్రవారము

నెల్లూరు వినాయకహాలులో

రాత్రి 10 గంటలకు.

ప్రఖ్యాత వీరగాథ - పద్మవ్యూహ ఘట్టం.

బెజవాడ న్యూ బెయిటలువారి

★ వీరాభిమన్య ★

పంచాంగం వెంకటరామానుజాచార్యులు • స్థానం నరసింహారావు • యన్. వి. యల్. నరసింహారావు బెల్లంకొండ • చిదమ్బరం • కొప్పరపుకోట సుబ్బ[illegible] నారాయణ • శ్రీమతి చంద్రకాంతంగారలు.

వీరందరి విభూతుల ప్రాబల్యాన్ని వెలితిపడుతుందని వదలలేనందుకు క్షమించండి.

కవి: చుట్టూవారి సత్యనారాయణ బహద్దూర్.

రేట్లు: రు. 5-4-0 4-4-0 3-4-0 1-0-0.

టిక్కెట్లు ఉదయం 10 గంటలనుండి హాలువద్ద. ట్రంకురోడ్డులో సైకిలుషాపు వి. వి. సుబ్బయ్యవద్ద అమ్మబడును.

మళ్లీ పిదే, అతిత్వరలోనే 'బభ్రువాహన' నటిస్తారు

కొత్తనాటకం, కొత్తరంగాలంకారాలు,

కొత్త ఆదర్శాలు, కొత్తవద్ధతులు—అన్నీకొత్తే.

ఒంగోలులో మెయిలు బండి పడిపోయింది

200 మంది చచ్చారు, 200 మందికి గాయాలు

3 తేది రాత్రి మద్రాసునుండి బైలుదేరిన కలకత్తామెయిల్ ఒంగోలులో గూడ్సుయింజన్‌తో కొట్టుకొన్నది. షుమారు 200 మంది చచ్చారనీ, 200 మందికి గాయాలని తెలుస్తున్నది. ఈప్రమాదానికి తార్వాత యేలం డిస్నీ యింతవరకు (ఉ. 11 గం.) రాలేదు గాన వివరాలేమీ తెలియడం లేదు.

—మా విలేఖరి.

నెల్లూరు ముచ్చట్లు

(4-వపేజి తరువాయి)

టివారో నాకు తెలియదు. విచారించి తెలుపుతాను.

నేను 2 తేది బుచ్చి బస్టాండువద్ద వుండగా ఉదయగిరి ప్రయాణీకులు చెప్పుకుంటున్న మాటలు వినవచ్చినవి. ఉదయగిరితాలూకా కంపసముద్రంలో ఒకఅధికారి 25 తేది ప్రాంతంలో ఒక బ్రాహ్మణ కొంపలోతనిఖీచేయవలసివుండగా ఒకరాత్రివేళలో ఇంట్లో శబ్దమౌతుండే బుచ్చమ్మ యింట్లోకివెళ్లిచూడగా యీఅధికారిమెడకు బంగారువడ్డాణం తగిలించుకొని యింకాకొన్నినగలుఅపహరిస్తుండగా చూచినట్లున్నా వెంటనే ఆమెకాళ్లమీదబడి క్షమాభిక్షవేడినట్లున్నా మొదలైనవిషయాలు చెప్పుకుంటుండగా విన్నాను. ఇందులో నిజమెంతో అబద్ధమెంతో? ఆయధికారి యెవరో, మీరేవిచారించుకోండి.

ప్రిన్సిపల్ వలేబర్డి యస్. తులసీదాసునాయుడుగారు 10-వ తేదితో ఉద్యోగంనుండి విరమించుకుంటున్నారు. 11వ తేది చార్జిఅప్పగిస్తారు వీరికిబదులు ఏ. రంగనాథంగారు ఆస్థానంలో కూర్చుంటున్నారు. వీరు నెల్లూరుకు వెనకటి పాతకాపురేనట. యిక్కడ వెనకకొన్నిరోజులు మునసబుగిరిచేసి పోయినాడట

వెంకురెడ్డి.

బుచ్చిదగ్గర వల్లాపల్లిలో తె. వెంకురెడ్డి ఆనే నాలుగు ఎకరాలుండే ఒక పురానా ఆసామి వున్నాడు ఒకర్నిగానకుండ ఒకరిదగ్గర 60, 60 వేలు అప్పులు తేలాడట. పరంధామరెడ్డి తవిడింది పెద్దవాడయితే వెంకురెడ్డి తవిడింది యెక్కువ నెక్క చిన్నవాళ్ల నేనట.ఇంతటనైనా మేలుకోండయ్యా!

చంద్రశేఖరరెడ్డి స్మారకం.

బుచ్చిలో బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి జ్ఞాపకార్థం స్మారకచిహ్నం యేర్పరచాలని బెజవాడ రామచంద్రారెడ్డిగారి ఆధ్వర్యాన ఒకఉపసంఘం యేర్పడ్డది. అనువర్తిలో వారిపేరుతో ఒకవార్డు కట్టించాలని కొందరు, పురమందిరం నిర్మించాలనని కొందరు, హాస్టలు కట్టిస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయాలిచ్చారు. మొత్తముమీద హాస్టలు నిర్మాణమే మంచిదని అధికసంఖ్యాకులన్నారు. షుమారు ముప్పయి, నలభైవేలు పడుతుందని గణితివేశారు. డబ్బు రాదికివచ్చేటప్పటికి మాటలు నల్లబడ్డవి. ముక్కులు చల్లబడ్డవి. అడిగీ అడగకముందే మేనకూరు బలరామిరెడ్డిగారుమాత్రము 2500 రూపాయలు చందావేసి అప్పుడే యిచ్చివేశారు. కాని తర్వాత రామచంద్రారెడ్డిగారికలం సాగనందున కథ అడ్డంగాతిరిగింది. చంద్రశేఖరరెడ్డిగారిపేర స్మారకం, అందులోను విద్యార్థుల కర్యవసరమైన హాస్టలునిర్మాణము, దీనికా వెనకాముందులు? రామచంద్రా రెడ్డిగారంతటివారు హృదయపూర్వకంగా పూనుకుంటే యీమొత్తం ఒకలెక్కా డొక్కా?

బుచ్చి హరిజనహాస్టలు

బెజవాడ శివకోటారెడ్డిగారు నిర్మించిన ఆ హరిజన హాస్టలుభవనం చూచాను. 35 మంది హరిజన విద్యార్థులుండున్నారు. రెడ్డిగారిసంకల్పం 150 మంది విద్యార్థులకైనా వసతికల్పించవలెనని వున్నది యీ సంవత్సరమే తగినకృషి సాగించనున్నారు. బ్రహ్మ తలిస్తే ఆయుస్సుకుకొరవా? భగవంతుడు వీరికి ఆయురారోగ్యములిచ్చి ప్రజాసేవ కవకాశం కల్పించుదు గాక.

దేవాలయ ట్రస్టీలసభ

27 తేదిన నెల్లూరులో జిల్లాలోని దేవాలయాం వారను ట్రస్టీలందరు రా. బ. ఓ. విశ్వనాథరావుగారి అధ్యక్షతన సమావేశమైదేవాలయాంఆక్టు 10సెక్షను 93 ను యీమధ్య సవరించినదానికి తమఅసమ్మతిని తెలిపారు. దాన్ని అమల్లో పెట్టడంఅవుతూ విచారణ కమిటీని వేయనున్నారు.

ఇంకా యీలాంటి చట్టాలకు అర్థాంతరాలా?

అగ్గిపెట్టెలు

ఈవారంలో అగ్గిపెట్టెలంకరువు విస్తారంగావుంది. ఎచ్చటచూచినా అగ్గిపెట్టెలంభజనే.

27 వ తేది వాకాటి రంగయ్యఅనే వర్తకుడు పైడిపాటి చంగయ్యకు అడన్నరకు అగ్గిపెట్టెయిస్తానన్నాడని రిపోర్టుచేయగా పోలీసుసర్కిల్ యిన్‌స్పెక్టరు 29 అగ్గిపెట్టెలు పట్టుకున్నారు.

అదేతేది గునుపాటి కనకమ్మను వల్లపూరి వెంకటకృష్ణయ్య అగ్గిపెట్టె అడిగితే ఒకటిన్నరఅణా తీసికొని యిచ్చిందట. సర్కిలుయిన్‌స్పెక్టరు సోదా చేయగా అమ్మగారి కరుపులో 183 అగ్గిపెట్టెలు దొరికినవి.

తులసీరామాయణం.

మొదటితేదినుండి టౌనుహాల్లో అభినవసూత సోముల అప్పారావుగారు తులసీరామాయణం వినిపిస్తున్నారు. 8 తేది సీతా కల్యాణం వైభవంగా జరుగుతుంది.

రెండు నూటపదహార్లు.

దుర్గా శర్మగారి యాజమాన్యమున తే 7 ది పురమందిరమున కూడినసభలో నెల్లూరు బార్ అసోసియేషనువారు కొప్పరపుకవుల ఆశుకవిత్వ ప్రదర్శనమునకు రెండు నూటపదహార్లుయిచ్చినత్కరించిరి.

యు. వి. యస్. మేనేజర్,

పిరిడిక్షనరీలో డిస్‌మిస్‌లు, సస్పెండ్లుతప్ప వేరే పదాలు లేవాఏమిటి?

బొబ్బిలినాటకం

1 తేది వినాయకలో బొబ్బిలినాటకం: ఆడనంగ తటుంచి రాళ్లవర్షం కురిసింది. ఇదంతా గేట్లలోవుంచే రౌడీల తగాదాఅంటారు సౌమ్యులు.

దొంగనుపట్టినారు.

28 వ తేది మినగల్లు వాస్తవ్యుడు కాటంరెడ్డి వెంకురెడ్డివద్ద 120 రూ॥లు, ఒకసిల్కుచీర, ట్యాటరీ లైటు వుండగా నెల్లూరులో ఆత్మకూరు బస్టాండువద్ద పట్టుకొని పోలీసుకు ఒప్పగించారు. వీరు పాత చరిత్రగలవారేనట.

' దొంగామానుషరూపేణ '

* * *

మెంగొలుకులు	పుట్టి 15	రు 225—0—0
నవర రర		87—8—0
వెండి తులం		1—21—8

(తరువాయి 7 పేజీలో.)

నెల్లూరు చిత్తూరుజిల్లా కాంగ్రెసు సేవాసంఘం.

పై సంఘసభ్యులుగా చేరువారు వెంటనే నాపేర దరఖాస్తులంపండి. వాటిపరిశీలనమీదట పిర్కాకొకరు చొప్పున రాష్ట్రకాంగ్రెసు నియమిస్తుంది. వారికి ముందు మూడుమాసాలకు నెలకు రు 5/-చొప్పున పోస్టేజిమాత్రం యిస్తారు. తర్వాత గౌరవభృతి. పేరు, రాజకీయజీవిత విశేషములు, ప్రస్తుతం చేస్తుండేపని, యేఫిర్కాలో పనిచేయగోరేది—యీవివరాలు తెల్పండి.

—రావిపాటి మహానంద,

వ్యవహారి, కురిచేడు—వయా బెజవాడ

కావలెను.

టెక్నికల్‌కోర్సుచదివిన స్పెషల్ సూపర్‌వైజరు కావలెను. వివరములకు యీక్రింద అడ్రసుకు తెలుపవలెను.

సానా నరసారెడ్డి,

కంట్రాక్టరు పి. డబ్ల్యు. డి. భీమవరం,

వుదయగిరితాలూకా-చినమానసూరుపోస్టు.

నెల్లూరు జిల్లా కోర్టులో.

ఒ. పి. నెం. 102/46.

పిటీషనరు:- చిలకపాటి కందాళ నరగోపాలాచార్యులు

రెస్పాండెంట్లు:- 1. యతిరాజ జియర్ మఠం వీర రాఘవాచార్యులు. 2. యతిరాజ జియర్ మఠం వెంకటలక్ష్మమ్మ. 3. నర్ధకాం శేషాచార్యులు.

1. 2 సాకీను శ్రీపెరంబుదూరు-చంగల్పట్టుజిల్లా.
3. సాకీను గూడూరు.

పై నెంబరున రేటు యతిరాజ జియర్ మఠం రుక్మిణమ్మకు రావలసిన డిక్రీ దాకిపిన్ని, ఆమెకు రావలసిన భరణమున్నూ యీనెంబరు పిటీషనరు రాబట్టుకొనుటకు తనకు సక్సెషనుసర్టిఫికేటు యిప్పించమని పిటీషను దాఖలు చేసుకున్నందుకు సదరుపిటీషనుమీద పై రెస్పాండెంట్లకు నోటీసునిమిత్తం 18—10—48 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణలున్నవారు పైతారీకున 10 గంటలకు కోర్టుకు హాజరై తెల్పుకోవచ్చును.

వురాలి వాసుదేవయ్య, ప్లీడరు.

నెల్లూరు డిస్ట్రిక్టు మునసపు కోర్టులో

ఎస్. వి. 280/1946.

పాలపర్తి వరహాలిశెట్టి .... వాది.

1. కొర్లి సుబ్బారాయుడుశెట్టి
2. అమరా వెంకటనరశింహులుశెట్టి } ప్రతివాదులు.

యీనెంబరున వాది దావాచేసినందుకు ప్రతివాదికి నోటీసునిమిత్తం తే 15—10—48 దికి వాయిదా వేయబడియున్నది. సదరు వాయిదారోజున 1-వ ప్రతివాదికిగల ఆక్షేపణలు 10 గంటలకు కోర్టులో తెలుపుకోవలసినది. లేనియెడల ప్రతివాది పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

దుండి విశ్వనాథం. బి. ఏ. బి. యల్.వాదివకీలు.

Wanted Clerk

Knowing English correspondence & Accountancy, Salary as per experience.

Apply Box No. 14.

Zamin Ryot - Nellore.

ప్రకటన.

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దువ్వూరు గ్రామములో పాలవల్లి, జిలుమూడి, పునుగోటి, వెమిరెడ్డి, అను నాలుగు కుటుంబములు జాయింటు కుటుంబములుగావున్నవి:-

ఈ జాయింటు కుటుంబమునకు వేమిరెడ్డి రంగారెడ్డి మేనేజరుగావుంటూ కుటుంబ ద్రవ్యముతోటిన్ని కుటుంబమునకు రావలసిన బాకీలకుగానున్ను స్థిరాస్తి తనపేరుతో కొనుగోలుచేసిన్ని అనుమానం పెట్టుకొన్ని ప్రాంసరీనోట్లు వగైరాలు వ్రాయించుకొన్ని వున్నారు. ఆయనపేరుతోవుండే స్థిరచరాస్తులు జాయింటు కుటుంబమునకు హక్కు అనుభవముకలిగివున్నవేకాని, ఆయనకు స్వంతహక్కు అనుభవముకలవికావు. జాయింటు కుటుంబాస్తిలో వేమిరెడ్డివారికి గల నాలుగోభాగంలో సదరు రంగారెడ్డికిన్ని ఆయన ముగ్గురు కుమారులకున్ను కలిపి మూడవభాగం హక్కుకలిగివున్నది. అనగా యీ మొత్తు కుటుంబాస్తిలో రంగారెడ్డికి మాత్రము 1/48 భాగమునకు హక్కుకలిగివున్నది. ఇటీవల సదరు రంగారెడ్డి కుటుంబమునకు హానికరమైన కొన్ని పనులు చేయుచూ చేయుటకు ప్రయత్నించుచూ వున్నారు. యీ సంవత్సరము జనవరినెల మొదలు ఇంటికిరాకుండా నెల్లూరు వగైరా గ్రామాదులలోనే వుంటున్నారు. ఆయన మేనేజిమెంటు అధికారము మేము రద్దుపరచుకున్నాము. ఆయనచేయు పనులు గాని ఋణములుగాని మమ్ములను బద్ధపరచవు. వేమిరెడ్డివారి కుటుంబము సదరు జాయింటు కుటుంబములో చేరినదికాదని కొన్ని వ్యవహార అవసరములనుబట్టి వేమిరెడ్డి రంగారెడ్డి వాదముచేసినట్లు తెలియుచున్నది. అట్టి అవసరముల కొరకవితెచ్చి మాతో కొందరిచేత కొన్నిపనులు చేయించినారు. అట్టివాదము నిరసవేయుడల ఆయనపేరవుండే యేవదాస్తి మా జాయింటు కుటుంబముతరపున యేజంటుగా ఆయనపేరవున్నట్లు భావించవలసినది. అట్టి సందర్భములో ఆయనపేరయుండే ఆస్తిలోగాని మా జాయింటు కుటుంబమునకు వున్న యితర ఆస్తిలోగాని ఆయనకు యేలాటి హక్కున్నూ లేదు. మా జాయింటు కుటుంబమునకే సంపూర్ణహక్కు కలిగియున్నది. ఈ విషయము అందరికి తెలియగలందులకు ప్రచురపరచడమైనది.

1. పునుగోటి సుందరరామిరెడ్డి, 2. పునుగోటి వెంకురెడ్డి, 3. యీ పిషాపీ పునుగోటి కనకమ్మ చేసినది. 4. యీ పిషాపీ జిలుమూడి కావమ్మ చేసినది. 5. పునుగోటి నారసింహారెడ్డి.

పునుగోటి సుందరరామరెడ్డి,

దువ్వూరుపోస్టు నెల్లూరుజిల్లా.

అడుగో! మాబావ వచ్చారు!!

రాధ:— అక్కయ్యా! అదిగో మాబావవచ్చారే! ఆట్రంకులో, భారతీమార్టులో కొన్న రకరకాల పట్టుచీరెలు, నట్టురవికెలు, చేనేతవస్త్రాలు తప్పక తెచ్చియుంటారు!

రుక్మిణి:—చెల్లీ! ఏ భా ర తీ మా ర్టే?

రాధ:— నెల్లూరు-ట్రంకురోడ్ 399 లో భారతీమార్టు చాలకాలము నుంచి గౌరవప్రతిష్ఠలతో వ్యాపారము సాగించుచుండు సంగతి నీవెరుగవటే. యిది నెల్లూరుబ్రాంచి ఆఫీసు. దీని హెడ్డాఫీసు మద్రాసు 364 ఎస్ప్లనేడ్‌లో వున్నది.

కుష్టు ★ బొల్లి

గ్యారంటీ చికిత్స

అన్నిరకముల కుష్టు, బొల్లి, అన్ని దశలలోను మాన్పగల్గుదుము. ఇతర చర్మవ్యాధులకు, సెగ, సవాయి మొదలగు సకల మేహములకు

★ బ్రాంచి బెజవాడ గాంధినగరం వాల్తేరు R. S. మదరాసు ★

ఆఫీసులు:— సికిందరాబాద్ 3560, కింగ్సు వే కటక్ బక్సీబజార్ ★

శ్రీ కృష్ణాశ్రమము

మా ఆశ్రమమునకువచ్చు వారికి సకల వసతులు చేయబడును. సుఖము నివారించువరకు చికిత్స

ఉచితము

10 రాణలలో కేటలాగులు. క్రొత్తగా అచ్చుబడిన పెద్ద తెలుగు కేటలాగులు యోగ్యతాపత్రములు వుచితము.

రెడ్డి & కో

(రిజిష్టర్డ్) H.O.

గోపాలపురం

(వయా) తణుకు, తూర్పుగోదావరి.

డాక్టరు. కోరా దంతాసుపత్రి — నెల్లూరు.



15సంవత్సరాలనుండి డా. కోరా నెల్లూరులో ఎందువల్ల వుండగలిగారు? ఇతరులనేకమంది వచ్చి-పోయారు ఎందువల్ల? మీరే ఆలోచించండి.

పండ్లు కట్టించుకొని సౌందర్యమును, మంచి నమలుడు శక్తినికలిగి ఆరోగ్యమునుపొందుడు.

పండ్లకు సంబంధించి అన్నిచికిత్సలకు సలహాపొందుడు.


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుపక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. Bombay 2.

పల్లెటూళ్లు

మా కనకగిరి

జిల్లాలోని యితర ప్రదేశము లన్నిటికన్నను మా తాలూకా కేవలము చెట్లుగుట్టలతో వాగువంకలతో నిండిన మెట్టభూమిగను జిల్లాస్థానమునకు మిక్కిలి దూరమునను వున్నది. పూర్వమొకప్పుడు ఆంధ్ర దేశము పేరెన్నికనందిన దినములలో శ్రీ కృష్ణ దేవరాయలుచే సైతము పరిపాలింపబడి కనకగిరిగా వర్ణింపబడిన మా బంగారపుకొండ ప్రస్తుతం బ్రహ రిగోతలకు వినియోగింపబడి జిల్లాలో అన్నిటను పేరుపూరులేని ప్రదేశముగా పరిగణింపబడుచున్నది. శ్రీ వెంకటగిరి కాళహస్తి రాజాగార్లకు మా తాలూకాకంటె ఆదాయపు అనుకూల వసతులుగల ప్రదేశము మరెచ్చటాలేదు. రాజాగారి ఉద్యోగస్తులకు జీతములు 1 పాలు, పైవరుంబడి 3 పాళ్లు. చెల్లు లేనిచోట ఆముదపుచెట్టె మహావృక్షమైనట్లు మా తాలూకాలో మోపాటి ప్రాజెక్టు అనే చెరువొకటి కలదు. దూరపు ప్రజలంతా అది యెంతటి ప్రాజెక్టో ననుకొంటారు. దీని పారుదల 8 వేల యకరములు కనిగిరి, కావలి, ఉదయగిరి మూడు తాలూకాలలో పారుతుంది. కాని దీని ఆధారమేమంటే. ఒకయేడు పండితే రెండేళ్లు మాత్రం ఖాయముగా ఎండుతుంది.

తిరుగా పంటవచ్చేవరకు పరిపంటమాత్రం పల్లెలకు పండుగలకు పెళ్లిళ్ళకుతప్ప యెల్లప్పుడు వారు కరువు దాలవు. యీప్రాజెక్టు నిర్మించి పాతిక సంవత్సరాలు నిండినను చెరువుమాత్రం నాలుగుదఫాలైన నిండియుండలేదు. మా కనిగిరికి పడమరగా చెలిగొండ కలదు. దరేపాటు కాపలెనంటే కోరినంత లభించును. మాకు తూర్పుగా పాలేటివద్ద కాటమరాజు దేవాలయముకలదు. ఇచ్చట ప్రతిసంవత్సరం గంగజాతర, వేడుకగా మంచి చల్లని సైకాల శ్వేష్ట మాసములలో జరుగును. మాపాలేరు శ్వేష్టమునుంచి నాటికి తప్పకుండా యేటికి యెల్లపిల్ల తెచ్చును. మా పెద్దరికల్ల దూదికిమించి దూదిగాని అద్దరుగాని మరెచ్చటాలేదు. ఒకమణుం దూది ఏకి నను ఒక్కతులంగూడా తరుగురాదు. అద్దరు ఉత్పత్తికి మాతాలూకాకు మించిన చోటులు ఆంధ్రదేశములో సైతంలేవు. కావాలంటే చరఖాసంఘపులెఖలు చూడండి. అపకారముగాని ఉపకారముగాని చేయజాలని సాధుస్వభావముగల మా యం.యల్.ఎ. గారి లాంటి వ్యక్తి మరెచ్చటాలేరు. సత్యాగ్రహ సమరములో జైల్లకు ఏవ్యక్తిగూడా వెళ్లకయే ఉద్యమము సాగించిన మాజిల్లాబోర్డు సభ్యులు. మరెచ్చటావుండరు. మా కనిగిరి చెప్పులవంటి పాదరక్షలుగాని వేసవికాలపు ఎండలుగాని మరెచ్చటవుండవు. మీరు చూడదలచుకుంటే (1) తుంగభద్రప్రాజెక్టు (2) రైలురోడ్డు మాకులభించిన తరువాతరండి. అప్పుడు మాకనిగిరి కనకగిరి ఎట్లాకాకపోవునో చూస్తాం.

—తూమాటి కృష్ణమూర్తి.

బుచ్చి. శేఖరయ్య స్మారకసభ

25 తేది సా॥ కొన్నిలు సభ్యులు రేబూరు సుబ్బరామిరెడ్డిగారి అధ్యక్షత్వంక్రింద జరిగిన పౌరసభలో సౌజన్యమూర్తులు, వదాన్య శేఖరులగు బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి అకాలమరణానికి చింతించుచూ, వారి ఆత్మకు శాంతి గలుగుగాకయనియు, వారికుటుంబానికి సానుభూతి తెలుపుచూ తీర్మానించిరి.

తీర్మానమును శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఉపపాదించగా, సూరి ఆదినారాయణయ్యగారు బలపరచిరి. పిదప అనంతాచార్యులుగారును రెడ్డిగారి సుగుణ సంపత్తినిగూర్చి ముచ్చటించిరి. —ఒ. వి.

స్మారక చిహ్నము.

రెడ్డిగారి జ్ఞాపకార్థము స్మారక చిహ్నమును ఏర్పరచవలసిందిగా తీర్మానించుచు పదిమందిని, తద్వినియోగాలకు యీక్రింది వారిని కమిటీగా ఏర్పరచిరి.

స్మారక కమిటీ

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, రేబూరు సుబ్బరామిరెడ్డి, మగ్గిశెట్టి సుబ్బరాయులుశెట్టి, సూరి ఆదినారాయణయ్య, కె. శివరావు, ఇనపాక వెంకటసుబ్బారెడ్డి, ఇప్పగుంట రామిరెడ్డిగారలు ఉపసంఘ సభ్యులు. —ఒ. వి.

నె. తా. సర్వేపల్లి ఫిర్కా- వ్యవసాయకూలీల సభ.

18 తేదిన కోరాబత్తిన చిన్నయ్యగారధ్యక్షతన పై మహాసభ సర్వేపల్లిలో జరిగినది. పదియార రాయన్న, చెరుకూరు రామిరెడ్డి, పెంచలపల్లి పెంచలయ్య, కోరాబత్తిన చిన్నయ్యగార్లు మాట్లాడినారు. కూలీలకుగల యిబ్బందుల గూర్చి సమగ్రంగా చర్చించుకన్నారు. —చిన్నయ్య.

వలసూలుసప్లయి.

వర్షపు కాపులు కొన్నివేలమంది, సముద్రపు ఒడ్డున జానెడు గోచిపాతతో చేపలుపట్టుక జీవించువారున్నారు. వారికి ప్రస్తుతం నూలుకొరతవలన వలలులేక పస్తులు దాదాపు పడుతున్నారు. వారికి 20 నెంబరుమేలు సప్లయిచేస్తాలు తక్షణం చేయుం ప్రార్థన. వేదగిరిరావు, అధ్యక్షుడు.

నె. జి. ఆర్యవాటి క్షత్రియసంఘం.

గ్రంధాలయాలకు 'పాడిపంటలు' పత్రిక.

మద్రాసుప్రభుత్వంవారు గ్రామరైతుల ఉపయోగార్థం 'పాడిపంటలు' అనే పత్రికను ప్రకటిస్తున్నారు దాన్ని గ్రంధాలయాలకు ఉచితంగా యివ్వమని కోరినాము. త్వరలో యివ్వగలరు. ఈలోపుగ గ్రంధాలయాల చిరునామాలు మాకుచేర్పండి.

కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంధాలయసంఘం, పటమటలంక (వయా) బెజవాడ.

తర్లుపాడు.

బ్లాకుమార్కెటు చేస్తున్నారనే అనుమానంమీద పావళ్ల వీరేశలింగందేవరగారింటిని పోలీసువారు 18 తేది సోదాచేసి, కొన్ని మాలులపైని స్వాధీనం చేసుకున్నారు. దేవరగారు డి. సి. సి. మెంబరు.

—ఒకవిలేఖరి.

ఈ దున్నపోతు లెవరివి?

కోరకొమ్ములవి, బంగకొమ్ములవి చివర కొమ్ములవి. 3 దున్నపోతులు నాపొలంలో 8 మాసాలనాడు మేస్తుంటే కట్టేశాను. ఇంకా యెవరూరాలేదు. యిక వుచేసి తోలుకపోండి. —పంది తిరిపాలునాడు, ముప్పాలుడు.

ఆత్మకూరు.

తాలూకా కాంగ్రెస్‌యెలెక్షన్ 15 తేది జరిగింది. షేకు మౌలాసాహెబు గారధ్యక్షులు చిన్ని వెంకట సుబ్బయ్యగారు కార్యదర్శి. —చిన్నయ్య.

• • •

15 తేది తా॥ కాంగ్రెస్ కూడి నెహ్రూప్రభుత్వాన్ని కొనియాడారు. తాలూకాలో ఖాదీప్రచారం చేయాలని పట్టుదలగా తీర్మానాలు చేసినారు. —కార్యదర్శి.

ముత్తుకూరు.

కాద్దులకు పోస్టాపీసుకు ఉదయంపోతే 10 గంటలకు అప్పుడుపోతే 3 గంటకు. అప్పుడుపోతే టైం అయిపోయిందంటారు. ఏమి చేయమంటావు నాయనా? —మందరరామయ్య.

ఏరువవారిపల్లె.

జిల్లాబోర్డు లైసెన్సు యిన్‌స్పెక్టరు తరాకా చూచారా? —నల్లమ్మ.

కాళహస్తి.

గత 8 తేదిన కాంగ్రెస్‌సంఘంవారు మంత్రులను దర్శించి తాలూకాకష్టంల వివరదలచారు. —దాస్.

బోగోలు.

ఇషాక్‌సాహెబ్ చక్కెరను బ్లాక్‌మార్కెట్టులో అమ్ముతుంటే ఆ వూరి కమ్యూనిస్టుసంఘంవారు పట్టుకొని పోలీసువారికి అప్పగించినారట. వెంకయ్య.

గొట్లపాళెం.

పిన్నలు, పెద్దలు బంగిరాగడం జాస్తవుతున్నది. అభివృద్ధిలో జాలుగదూయిది? —దీక్షం.

కొడవలూరు.

కాకరపర్తి సత్యనారాయణగారు 13 తేదిన దివ్యజ్ఞాన దీపికను, శ్రీధర్మములమీద ఉపన్యసించిరి. —రామయ్య.

పులివెందుల

10 తేదిన టవుక్‌కాంగ్రెసు ఎలెక్షన్ జరిగింది. యిక్‌. నరసింహం, ఇనయ్య అధ్యక్షకార్యదర్శులు. —కార్యదర్శి.

నెల్లూరు ముచ్చట్లు

(కొరవ.)

హిందూమహాసభ.

20 తేది సమావేశములో హైదరాబాదు సంస్థా నమునకు అక్కడి హిందువుల సహకారము చేయును గమిక బంధించుచున్నామన్నారు.

• • •

దసరా మహోత్సవ సందర్భమున 20 తేది పుర మందిరాన సభజరిగింది. కాకర్ల వెంకటప్పయ్య ఎం. ఏ. బి. యల్. బి యిడి. గారు తిక్కన యుగపు సాంఘిక పరిస్థితులగూర్చి మాట్లాడిరి.

• • •

శివశ అధ్యక్షాన 2 తేది పురమందిరంలో పా యంత్రంతో గంగకు శరన్నవరాత్రులు, విజయదశమి ప్రాశస్త్యాన్నిగూర్చి పండిత నోముల అప్పారావు గారు వివరీకరించారు.

• • •

సభ యెన్నికలు 22 తేదిన జరిగినవి. అధ్యక్షు లు: సైదా సుబ్బరామయ్యగారు కార్యదర్శి: కాళహస్తి రామనాదంగారు.

గాంధిజయంతి.

125 సంవత్సరాలు గాంధిగారు బ్రతకాలని అన్నే జరం యెద్దులగట్టి బహుముచ్చటగా పూవుబండ్ల మమర్చి వేణుగోపాలస్వామి హరిజనదేవాలయ ప్రవే శానంతరం అచ్చటనుండి బ్రహ్మాండమైన పుష్పవం బయలుదేరి మిషన్ హైస్కూలు, పొస్టాఫీసు రోడ్డు, టపుహాలుమీదుగా ట్రంకురోడ్డు, వంతపేట రంగనాయకులపేటమీది పూరుచుట్టుకొని వచ్చింది. పౌరులపుత్సాహం, జనసమ్మేళనము — అదృశ్యం చూచితీరవలసిందే.

ధాన్యంధర విర్ణయం.

మద్రాసుప్రభుత్వం కోరికప్రకారం (నెల్లూరు) అగ్రికల్చర్ ఛేంబరువారు 27 తేదిన సమావేశమై 1946 సంవత్సరపు దేసిక్ ధరకన్న 50%యెక్కువగా ధాన్యంధరవుండాలని తీర్మానించారు. అలాంటప్పుడు అవసరవస్తువుల ధరలు ప్రస్తుతంకన్న పెరిగివుండ కూడదన్నారు.

బాల్యవివాహము.

చతుర్వేదుల రామచంద్రయ్య వంతంగి సుబ్రహ్మ ణ్యముగార్ల శమబిడ్డలకు బాల్యవివాహము చేయను న్నారని హిందూ పంస్కరణపమితివారి రిపోర్టుమీద కోర్టువారు నోటీసునిచ్చియుంటే అట్టిదేమీయు ఆలో చన పెట్టుకోలేదని వారు వ్రాసియిచ్చినందున సమితి వారు విరమించుకున్నారట.

రంగనాధస్వామిదేవాలయ హరిజనప్రవేశము.

ట్రస్టీలు మొన్న 25 తేదినకూడి ప్రవేశానికి ఒప్పు కున్నారు. ఇక ప్రభుత్వపునమ్మతే ఆలస్యం.

హిందీ సప్తాహం.

వి. ఆర్. కాలేజిలో 2 తేది వెంకటేశ్వర హిందీ ప్రేమీమండలివారి అధ్వర్యమున హిందీ సప్తాహం జరిగింది. అసెంబ్లీ అధ్యక్షులు శివషణ్ముగంపిళ్లైగారు హిందీ ఆవశ్యకతనుగూర్చి విపులీకరించారు. 3 తే దిన పోటీపందెములుజరిగి బహుమతులివ్వబడినవి.

బ్లాక్ మార్కెట్.

12 తేది రాత్రి 9 మంది 11 గంటకు ఆవులమీద వెంకటగిరికి వడ్లువేసుకపోతుంటే పబ్ యిన్ స్పెక్టరు వగైరాలు పట్టుకొని 13 తేది మనుష్యులను జామీను మీద వదిలారట.

రెడ్ క్రాస్

24 తేది రాజం శిశుసంరక్షణ కేంద్రమునకు శలవలి తలంపుగా ఆరోగ్యశాఖ డిప్యుటిడైరెక్టర్ వచ్చింది. రాజంసరి (ప్రెసిడెంటు)గారు వారికి భవనమును, సంఘకార్యక్రమాన్ని, అచటి బిడ్డ తల్లులను అంత వివరంగా చూపారు. బిడ్డలకు శిశుపదార్థాలు పంచి పెట్టిరి.

జిల్లాబోర్డు - మునిసిపాలిటీలకు కాంగ్రెస్ నామినేషన్లు.

నెల్లూరు జిల్లాబోర్డు మునిసిపాలిటీలకు కాంగ్రెస్ తరఫున్ను దాఖలుచేయుటకు ఆఖరుతేది అక్టోబరు 4. మునిసిపాలిటీకి వట్టణకాంగ్రెస్‌సంఘం శిఫారిస్ 15 తేది. రెండింటికీ కాంగ్రెసు నిర్ణయాలు 25 తేది. అప్పీల్లు 28 తేది. విచారణ నవంబరు 6, 7 తేదులు. నిరసాక్షికాల్ప్రకటన నవంబర్ 16 తేది.

సాధారణవార్తలు.

ఎయిడెడ్‌స్కూలు టీచర్లకు మేనేజ్మెంట్లతో సంబంధంలేకుండా కరువుభత్యములోసగం ప్రభుత్వం వారిస్తారు.

* * *

మూర్ఖంద్‌నదికి విరువూవద్ద ప్రాజక్టు కట్టే విషయమై ఒరిస్సా, మద్రాసుప్రభుత్వాలు చేసికొన్న ఒడంబడికను ఒరిస్సాశాసనసభవారు ఆమోదించిరి.

* * *

హిందీ పోషణకుగాను మద్రాసు ప్రభుత్వంవారు 150000 రూ. మంజూరుచేశారు. హిందీపంతుళ్లు స్కూల్‌ఫైనల్ పరీక్షఅయివుండాలనే నిబంధన తీసే శారు.

* * *

రేపు నవంబరులో నెహ్రూ 58 వ జన్మదినోత్స వంవస్తుంది. అవారు 58 తులాల బంగారుపళ్లెమును అ. రా. విద్యార్థికాంగ్రెస్ బహూకరిస్తుంది.

* * *

మద్రాసుఅసెంబ్లీ డిసెంబరు 2 తేదిని తిరిగి సమావేశంకావచ్చు. ఈసారి విపులమైన కార్మిక చట్టం చర్చకురావచ్చు.

* * *

దారిలో జబ్బుపడి నెల్లూరు ఆస్పత్రిలో చికిత్స నొంది ఇప్పుడు ఆరోగ్యంతో సంసారంతోటి కల కత్తా కిల్లోరాం ఏదారణనిమిత్తం ది సోమయ్యవం తులుగారు 30 తేది బయలుదేరి వెళ్ళినారు.

* * *

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ సమావేశం అక్టో బరు 20 తేదిని జరుగుతుంది.

* * *

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆజాదేవుండాలని సోష లిస్టు నాయకుడు జయప్రకాశ్ సూచిస్తున్నాడు.

* * *

బియ్యంరేషను యిక తగ్గదని ప్రకాశంగారు చెబు తున్నారు.

* * *

మద్రాసు రాజధానిలో 7 కేంద్రములందు 2 తేదిన ఖాదీవుత్పత్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 7 కేంద్రములలో 3 తమిళనాడు 3 ఆంధ్ర 1 కేరళ. ఆంధ్ర 3 న్ను తుని, గురవారెడ్డిపాలెం, ఎఱ్ఱుకొండ యీమూటి ప్రారంభోత్సవాన్ని ప్రభావిగారేచేశారు.

* * *

మద్రాసుమంత్రులు 1, 2 తేదులందు మద్రాసులో ఒక్కరూలేరు. అంతా ఖద్దరుప్రణాళిక, మద్యనిషేధ ప్రారంభోత్సవాలకు వివిధప్రాంతాలకు వెళ్లారు.

* * *

బెల్లంధర నవంబరు 1 తేదినుండి విర్ణయింప బడుతుందట.

———

కనకమ్మ గారినే

కొందరు నన్ను జిల్లాబోర్డుకు నామినేషను వేయ మని కోరుచున్నారు. వారికి కనకమ్మగారి నామినే షను వస్తుందని తెలియదుగాబోలు. ఆమెగారు నా కంటె మెన్నోరేళ్లు త్యాగంచేసియున్నారు. వారిని బలపరచుటకుగాను నేను విరమించుకుంటున్నా.

నేను సర్వరాదాగా నున్నంతకాలం ప్రతి అధ్య క్షుడు నన్ను మర్యాదతో చూచినందుకు కృతజ్ఞ రాలను. —పట్నం సుబ్బమ్మ.

———

రామబ్రహ్మంగారి మరణానికి విద్యార్థికాంగ్రెస్ సానుభూతి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్‌వారు పౌరసత్వ కళా శాలలో 1 తేదినకూడి ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత గూడవల్లి రామబ్రహ్మంగారి అకాలమరణానికి విచా రం తెలుపుతూ వారి కుటుంబానికి సా ను భూ తి తెలిపారు. —— —కార్యదర్శి.

రాష్ట్రవిద్యార్థి పౌరసత్వ కళాశాల

25 తేదిన అవనిగడ్డలో సైకిళాలాల రత్నమాంబ గారి అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. వీరా చారిగారు పతాకోత్సవం జరిపారు. ప్రగడ కోటయ్య గారు పఠనుప్రారంభించి పరిశ్రమలు, నిరుద్యోగ సమస్య, ఆర్థికవగైరా విషయాలగూర్చి పువన్య సించిరి. —— కార్యదర్శి

కార్యాలయంమార్పు.

గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యాలయం మారీసు పేట తెనాలికి మార్చబడినది. —కార్యదర్శి

——

ఈ శేకరున్న
రత్నపురుషలేహ్యం
ఆంధ్రదేశ
మునందు మొదటినుండియు
ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వర ఫార్మసి, రాజమంద్రి.

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 ఔ॥ సీసా రు 3—8—0.

*

ఆరోగ్యసుధ సమస్తసెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

*

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

Note:- మా 250 రకముల మందులును మా గ్రంధములును మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమంద్రి :: (M.S. M. RY.)

సుధా చంద్రిక.

"అన్ని శగలమ అద్భుతముగ తగ్గించును"
అన్ని చోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమంద్రి.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటిచికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో.. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

పసిపిల్లలకు

*

అజీర్ణము మిదిరి విరచులబ్బులు వచ్చును. అపైన పాండువు, కామెల, వావు, మొదలగు దారుణవ్యాధులు కల్గును. లివరువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకుమందులు వెతకుటకన్న బిడ్డల కజీర్ణము రాకుండ చేసికొనుటయే మంచిది. అందుకు

బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, వీటివలన కలుగు జలుబు, జ్వరము మొదలగు వ్యాధుల పోగొట్టి, బిడ్డ లకు మంచిఆగ్ని,ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

సి. ఆర్. గోపాల్‌బ్రదర్సు,
ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.

జీవమిత్ర సీసా 1-8 రు. 1—8—0

పల్పనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి వంటోగశక్తి నిచ్చును.
యస్. వి. శాస్త్రి అండ్ కో,
ముప్పవరం, పెదచెరిపోస్టు. (వయా) ఒంగోలు.

రంగనా టేకు

దూలాలు - వంతులు సరములు వగైరా అమ్మబడును
—పులి వెంకటసుబ్బయ్య
కోమలవిలాస్ ప్రక్క సైకిల్‌షాపు
ట్రంకురోడ్డు — నెల్లూరు.

జి. వి. చల్లాపిల్లశెట్టి కంపెనీ

జనరల్‌మర్చంట్సు—శిఖరంవారిపేట.
60 సెండ్లుగా మండలవాసుల అభిమానమును చూరగొనినకంపెనీకి వారసులు
స్వర్గీయ చల్లాపిల్లశెట్టి పరోక్షంతు వారసు గుమసాటి రాధాకృష్ణయ్య

— అంగడి —

యధాప్రకారం తాము ఆందరించ గోరుచున్నాము.



శాశ్వాలికంగా ఉపశమనము కలిగించే మం దులను వాడటం చాలా పెళ్లితనం"


అప్పటికప్పుడు పెంపనే గుణమిచ్చుటయే గాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహరి మాత్రమే. శ్వాస హరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గు పోయి, శ్వాసధారాళమగుటయేగాక, తీర్థకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నరుము నొప్పి, గొంతుకలో సనకలిగించు దగ్గు, మొద లగు గుండెజబ్బులకు శ్వాసహరి (పీలిరంగు ప్యాకెట్లు) ను వాడుడు. మలబద్ధకము, పులి తేపులు, వీటిచే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులగు వారు శ్వాసహరి కాంపౌండు (ఎరుపురంగు ప్యా కెట్లు)ను వాడుడు.

అందరుకెమిస్టులవద్దను. 3, 6, 12 డొస్సుల సైజులలో, రు 3-8-0, 5-12-0, 10-0-0 ల ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—
మెసర్సు: అప్పా & కో. త్రైనాబజారురోడ్డు.
.. శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్, తంబుచెట్టీ
.. అమృత రత్నాకర ఫార్మసి. గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేయువారు
డాక్టర్ పురోహిత్
ఫార్మసీ,
కొల్హాపూర్.



PUROHIT
SHWAS-HARI

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) - నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, రుద్రవాతం, చప్పు, తిమ్మెర్లను శ్వరలో గ్యారంటీగ కుదుర్చును. దా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించి నది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0.
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.
188 కాకర్లవారివీధి, నెల్లూరు.

జమీన్దారీ పద్ధతి రద్దు కావలెను.

అడవుల హక్కులు—జమాబంది—జాయింటుపట్టాలు—జమీందారుని విధులు

నెల్లూరు న్యాయవాదుల చర్చల సారాంశాలు

(గతవారం కొనసాగింపు.)

అడవుల హక్కులు.

ఎస్టేట్లలో సెటిల్మెంటు ప్రవేశపెట్టుటవలన, పశువులమేతకు వనరులుగలపీక్లను, సేద్యపుసామానులు తయారుచేసుకొనుటకు కొయ్యలిచ్చు అడవులను, ఎరువులుగా ఉపయోగపడు ఆకులుదొరకు ప్రదేశములను గ్రామస్థుల సామూదాయక సౌకర్యములకుగా ప్రత్యేకింపవచ్చును. ఇంతేకాక రైతులకు పశువులమేతలకు సంబంధించిన కొద్దిపాటి హక్కులీయవచ్చును. గవర్నమెంటు భూములలోవలె రైతులకు వసతులు కలిగింపవచ్చును.. ప్రతి గ్రామమునకుసంబంధించిన అడవిభూములయందును బీడుభూములయందును పశువులమేతహక్కు రైతులు చెలామణీ చేసుకొనుటకు పర్మిట్లు ఇచ్చుట. స్వయముగా భూమి సాగుచేయువారే ఈ పర్మిట్లు పొందుఏర్పాటు చేయవచ్చును. పర్మిట్లు ఇచ్చువిషయములో ఏదేని తకరార్లు వచ్చినయెడల ఆతకరార్లు కలెక్టరు తీర్మానించునట్లు చేయవచ్చును. ఫారెస్టుయాక్టు జమీందారీ అడవులకు అన్వయింపజేసి, జమీన్దారుడుగాని లేక అర్హతగల మరియొకరుగాని ఫారెస్టు ఆఫీసరుగా అధికారము చెలాయించునట్టి పద్ధతిని ప్రవేశ పెట్టవచ్చును. అడవిప్రదేశములను సాగుబడిక్రింద మార్చుటమాత్రము, కలెక్టరు అనుమతిలేక జమీందారుడు చేయగూడదని శాసించుట శ్రేయస్కరము.

జమాబంది

సర్వేచేయించుట, సెటిల్మెంటు ఏర్పాటుచేయుట, గ్రామసాముదాయిక భూములనునిర్ణయించుట, వీటితో శిస్తువిధి ఊరకున్న ప్రయోజనములేదు. ఎస్టేటు ప్రొప్రయిటరు అనధికారముగ పోకిరితనము చేయకుండు కట్టుదిట్టములు కావింపవలయును. ఏటేట జమాబందిజరుగు పద్ధతియము చేయుటయే దీనికి మందు. జమాబందిలోగడ గ్రామమునకు డిమాండు మొత్తమును నిర్ణయింపవలసినది. ఈజమాబంది గవర్నమెంటు రివిన్యూడివిజనల్ ఆఫీసర్లు జరుపవలయును. వీరికే సెటిల్మెంటుఆఫీసర్లని నామకరణముచేసి వీరిచేత జమాబంది చేయింపవలయును. అట్లుచేసినపక్షములో గ్రామముయొక్క డిమాండు వీరివలన నిర్ణీతమగును. ఇట్లు నిర్ణీతమైనమొత్తమును జమీందారు వసూలుచేసికొనును. అంతకంటె అతడు చేయగలిగిన పోకిరితనము వేరే ఏదియుఉండదు. ఈపద్ధతి ఎస్టేట్సుల్యాండు ఆక్టులో సవరణద్వారా ప్రవేశపెట్టవచ్చును. ఈమార్పువలన అతిప్రశస్తమైన మేలుకలుగును.

జాయింటుపట్టాలు.

సెటిల్మెంటు ఆఫీసర్లనను హోదాతో గవర్నమెంట్లు డివిషనల్‌ఆఫీసర్లు జమాబంది చేయుటవలన కయ్యలను భిన్నములు పెట్టుటఅను సమస్యపరిష్కారమగును. జాయింటుపట్టాలవలన రైతులకు అనేకమైన చిక్కులు కలుగుచున్నవి. భిన్నములు పెట్టించుటకు అనువైనపద్ధతి ప్రస్తుతము జమీనులలోలేదు. ఈ భిన్నముల పరిష్కారముకూడా యేటేట జరుగు జమాబందిలోచేయించుట అత్యవసరము. జాయింటు పట్టాల ఏర్పాటు జమీందారు కోరునదికాదు. గ్రామాధికారులు నిరక్షరాస్యులైన అమాయకపు రైతులను మోసగించి సులభముగా అక్రమమైన ఆదనీను వసూలుచేయుటకు యీజాయింటుపట్టాలపద్ధతి ఉపకరించును. గ్రామాధికారులు జమీందార్లకును ప్రొప్రయిటర్లకును అణగిమణగిఉండి అంటియుండువారు కారు. జమాబంది డివిషనల్‌ఆఫీసర్లు చేయుఏర్పాటు చేయబడుచో గ్రామాధికార్లు డివిషనల్ ఆఫీసర్లవద్ద మామూలుగా రామేవిధముగా జమీందార్లయెడ ప్రవర్తించుచుండిరో అట్లు వర్తించుటకు వీలుండదు. రైతులకు ఆ ... మేలుకలుగును. వారి యాందోళన ఫలమవుటకు ఉపకరించుననుటకు సందేహములేదు.

జమీన్దారుని విధులు.

17. ఈ ప్రొప్రయిటర్లయొక్క ఆదాయ వ్యయములమీద గవర్నమెంటువారు అధికారము చెలామణీ చేయవలయును. సాలుకు సుమారు 31½ లక్ష, 2½ లక్ష రూపాయల వరుమానముగల బంగనపల్లినవాబు, సొండూరురాజాగార్ల విషయము యించుక ఆలోచింపుడు. పెద్దపెద్ద నేరములుగావించిన శమప్రజలకు ఈజమీందారులు శిక్షవిధించు అధికారముగలిగియుండుటయు, మర్యాదలాంఛనముగా నియమిత కాలములందు తుపాకులప్రేద్యుగౌరవము వీరికుండుటయు నిజమే. అంతమాత్రమున వీరి యాదాయ వ్యయముల పట్టికను రెసిడెంటు పరిశీలించి అంగీకరింపవలసిన నిర్బంధమేల విధింపబడియున్నదో వీరి యాదాయములకంటె ఎన్నోరెట్లు అధికమైన వరుంబడిగల జమీందారుల బడ్జెట్లపై గవర్నమెంటువారికి పరిశీలనాధికార మెందుకులేదో ఊహింపరాకున్నది. ఇది వింతగదా! ఏటేట, రాదగినఆదాయము.ఖర్చుల కప్పీలు. వీటిని వివరించి పట్టీతయారుచేసి ముందుగా రెసిడెంటుకు పంపుకొనుటయు, ఆయధికారి ఈపట్టీని పరిశీలించి అనవసరమైనఖర్చులను జమీందారుడు తమ సొంతవిషయములకై చేయకుండునట్లు వారించుటయు మనముచూచుచున్నాముగదా! జమీందారులు వసూలుచేయు వెలమొత్తములు గొప్పవి. విజయనగరంరాజాగారు ఇరవైలక్షల రూపాయలు, బొబ్బిలిరాజాగారు యేడులక్షలు. వెంకటగిరిరాజాగారు పదమూడులక్షలు - రూపాయలుగ ప్రొప్రయిటర్లకును రాజాధికారముగల జమీందారులకును వ్యత్యాసమున్నది. ప్రొప్రయిటర్లు తమ ఆదాయమును అయోగ్యమైన పనులమీద వెచ్చించుచు, రైతుల యావశ్యకతలకు కొంచెమైన ఖర్చుచేయకుండుట అందరికిని తెలిసినదే. కాబట్టి ప్రతి ప్రొప్రయిటరు జిల్లాకలెక్టరుకు తమ జమీన్ పరిపాలనమునకు సంబంధించిన రిపోర్టునొకదానిని తయారుచేసి, తమ లాబడి, ఖర్చులు — ఇవి తెలియచేయవలయునని యు అరిపోర్టును కలెక్టర్లు పరిశీలించి ఆమోదించిననే కాని జమీందార్ల వ్యవహారము సాగుటకు వీలులేదని గవర్నమెంటువారు నిబంధింపవలయును. అవిచ్ఛిన్నముగా దుష్పరిపాలనమునకులోనైన జమీందారీని "కోర్టు ఆవ్ వార్డ్సు" అధికారముక్రింద ఉంచుటలో లాభములేదు. జమీన్ యొక్క ఉత్తరోత్తరాభివృద్ధికి ఉపయోగింపని ఖర్చులుపెట్టుటకంటె దుష్పరిపాలన మింకొకటియుండునా? దుష్పరిపాలనమన్న అదియే అని గవర్నమెంటు శాసింపవలయును. తమ 'బడ్జెటు'ను పరిశీలనార్థమై పంపనిరాకరించుట కేజమీందారుడును సాహసించరు. అట్లుచేసినచో తమకు పదచ్యుతికలుగుటయు 'కోర్టు ఆవ్ వార్డ్సు' చేతిక్రిందికి జమీందారీపరిపాలనము పోవుటయు తటస్థించును. ప్రజలుగూడా అట్టిజమీందారునియెడ సానుభూతిచూపరు. జమీందార్లబడ్జెటును ఫోర్టు సెంటు జార్జి గజెటులోగాని, జిల్లా గజెటులోగాని విస్తృతముగా ప్రకటించినయెడల వీరి ఆదాయవ్యయముల విషయమున ఏలాటి చిదంబరరహస్యములును వుండుట కవకాశములు తొలగిపోవును. ప్రకటించుటకాక్షేపణ లేముండును? ప్రకటింపరాని వ్యాపారరహస్యములుండుటకు జమీందారీలు వర్తకస్థానములు కావుగదా! - ఈవిధమైన నిబంధనలు గవర్నమెంటువారు శర్తు జమీ అములులోపెట్టి, ఈనిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించినచో, ఇంకను బలవత్తరమైన పద్ధతుల ప్రవేశపెట్టబడునన్నరీతి జమీందారుల హృదయములలో జనించినయెడల జమీందారీరైతులకు క్షేమము తప్పక కలుగును. (సశేషం)

బహు భార్యత్వమును నిర్మూలింపమని అసెంబ్లీలో అయ్యదేవర కాళేశ్వరరావుగారుకోరారు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

(చింతలూరువారి)

బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.

NOTICE

To our worthy customers

We beg to announce that we can offer you penicillin, Sera, and vaccines fresh from frigadaire.

C. R. GOPAL BROS.,

Trunk Road :: :: :: Nellore.

9500 కేసులు నయమయినవి.

టాన్సినాల్ TONSINOL — గొంతుకండలకు కత్తికోతలేని మందు. 40 రోజులకు రు 9 లు. 20 రోజులకు రు 5 లు

నాష్ట్రినాల్ NOSTRINOL — ముక్కుకండలకు, తలనొప్పికి వాసనతెలియకుండుటకు, వీటికి ఆపరేషనులేని మందు. పెద్దబుడ్డి రు 4-8-0, చిన్నబుడ్డి రు 2-8-0.

వి. పి. చార్జి రు 0—14—0 లు. అన్ని మందులషాపుల్లో దొరకును.

కష్టతరమైన కేసులలో మా టాన్సిల్సు స్పెషలిస్టు డాక్టర్ డి. అప్పారావు L.I.M. గారి సంప్రదించండి.

టాన్సినాల్ లేబరేటరి, 53 గోవిందప్పనాయకన్‌వీధి - మద్రాసు.



మహాత్రిఫలాదితైలము

రక్తపోటు — నిద్రాభంగము — శిరోభ్రమ మనోదౌర్బల్యములకు.

కల్పాశ్రమము :: నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7. సారంగపాణికోవెల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15. పుగళియపిళ్లెవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.

హిమగిరి తైలం (REGD.)

ఈమె తన తలవెంట్రుకలకూ అభ్యంగన స్నానమునకూ ఈ తైలమునే వాడుచున్నది.

ఈమె అందరికి చెప్పునది ఏమిటి? ఈ తైలము వలన నాకు తలపోటు, తలనొప్పి, కండ్లు మంట, వెంట్రుకలు రాలుట ఈలాటి వ్యాధులు మాయమైపోయి నెమ్మదిగా వున్నాను. ఈదినమే ఒక బుడ్డి తైలమును వాడుడు.

నూరు మందులకన్న ఒక బుడ్డి తైలము శ్రేష్ఠము.

స్టాకిస్టు:—

Dr. K. సుబ్బరామయ్య L. M P. కావలి.

సి. సుబ్బారావు & Sons ట్రంకురోడ్డు - నెల్లూరు.

క్రిష్ణా & Sons కర్నూలు.



తయారు చేయువారు:— RATAN MISRI DEPOT, BANGALORE CITY

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.